RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 330 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 20, ఏప్రిల్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## నల్లగొండ సభపై సమాచారం లేదు

**అందుకే ఆ సభకు హాజు కాను: ఉత్తమ్**



సూర్యాపేట,ఏప్రిల్19(ప్రజా మంటలు): నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 21న టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరుద్యోగ నిరసన దీక్ష నిర్వహణపై తనకు సమాచారం లేదని, తాను

# అప్పులకుప్ప సింగరేణి..

- కెసిఆర్ దోపిడీతో సింగరేణి నిర్వీర్యం
- ఆర్థిక మూలాలను దెబ్బతీస్తున్న వైనం
- బిఆర్ఎస్ జేబు సంస్థగా సింగరేణి
- ప్రజలను తప్పదోవ పట్టించే యత్నాలు
- అప్పల కుప్పను చేసి ప్రైవేట్ చేస్తున్నారన్న దుష్ప్రచారం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్19(ప్రజా మంటలు) : సింగరేణిలో కేసీఆర్ కుటుంబ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.సింగరేణి బీఆర్ఎస్ నాయకుల జేబు సంస్థగా మారిపోయిందని ఆరోపించారు. సింగరేణి పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని కేంద్రమంత్రి అన్నారు. సింగరేణి అధికారులు చిన్న పనికి కూడా ఎమ్మెల్యేల ఇంటికెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చివరకు కార్మికుల డ్యూటీ షిఫ్టింగ్ మార్చాలన్నా అధికార పార్టీ నాయకుల జోక్యం ఎక్కువయిందన్నారు. సింగరేణి పరిపాలన పూర్తిగా కుప్పకూలే పరిస్థితి ఏర్పడిందని..ఈ సాకుతోనే బీఆర్ఎస్ నాయకులు ప్రైవేటీకరణ అని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ తెలంగాణను సాధించు.. సింగరేణిని రక్షించు నినాదం తీసుకుంటే.. ఇవాళ సింగరేణిని రక్షించే బదులు భక్షించే విధాన్ని కేసీఆర్ అమలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్గత ప్రైవేటీకరణ, ఔట్ సోర్సింగ్ అధ్వాన్నమైన ఆర్థిక పరిస్థితి నెలకొందన్నారు. పరిపాలన పతనం, సింగరేణి సిబ్బందిని గణనీయంగా తగ్గించడం, గనులలో భద్రత లోపించడం, అన్ని వ్యవహారాలల్లో రాజకీయ జోక్యం చేసుకోవడం షరా మామూలైపోయిం దని విమర్శించారు. ఎన్నికలొచ్చినప్పుడే సీఎం కేసీఆర్‌కు సింగరేణి కార్మికులు గుర్తుకొస్తారని.. వారి జీవితాలు, జీతాల గురించి ప్రస్తావిస్తారు కానీ మళ్లీ వారిని పట్టించుకోరన్నారు.

అసెంబ్లీలో, అసెంబ్లీ బయట 2014,2018,2019 ఎన్నికల్లో సింగరేణి కార్మికులందరికీ కేసీఆర్ సొంత ఇల్లు కట్టిస్తామని హామీ ఇంత వరకు నెరవేరలేదన్నారు కిషన్ రెడ్డి. సింగరేణిని దేశమంతా విస్తరిస్తామని .. ఇతర దేశాల్లో కూడా బొగ్గుగనులను లీజ్ కు తీసుకుంటాం, అంతర్జాతీయంగా సింగరేణిని విస్తరిస్తామని చెప్పిన కేసీఆర్.. తొమ్మిదేళ్ళైనా ఆ హామీలు ఎందుకు నెరవేరలేదో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేటువంటి సింగరేణి సంస్థలో పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య రోజు రోజుకి తగ్గిపోతోందని కిషన్ రెడ్డి తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని పట్టించుకోవట్లేద న్నారు. 2014 ఏప్రిల్ లో 62 వేల మంది సింగరేణి కార్మికులు పర్మినెంట్ ఉద్యోగులుగా పనిచేస్తుంటే ఆ సంఖ్య ఇపుడు 43 వేలకు పడిపోయిందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం20 వేల

మిగతా... 2లో



# చైనా వెనక్కి...

**ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా భారత్**

**142.86 కోట్ల జనాభాతో అగ్రభాగంలో మనం**

**చైనాను మించి ముందు వరసలో నిలిచాం**

**ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక వెల్లడి**

న్యూఢిల్లీ,ఏప్రిల్19(ప్రజా మంటలు) : ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా భారత దేశం రికార్డు సృష్టించింది. జనాభా విషయంలో చైనాను వెనుకకు నెట్టింది. చైనా జనాభా 142.57 కోట్లు కాగా, భారత దేశ జనాభా 142.86 కోట్లు. ఐక్యరాజ్య సమితి బుధవారం విడుదల చేసిన నివేదిక ఈ వివరాలను వెల్లడించింది. వివిధ దేశాల జనాభా సమాచారాన్ని ఐక్యరాజ్యసమితి 1950 నుంచి సేకరిస్తోంది. అత్యధిక జనాభాగల దేశాల జాబితాలో ప్రథమ స్థానంలో భారత దేశం నిలవడం ఇదే మొదటిసారి. చైనా జనాభా 1960 తర్వాత మొదటిసారి గత ఏడాది తగ్గింది. 1960లో అప్పటి మావో జెడాంగ్ ప్రభుత్వ వ్యవసాయ విధానాల వల్ల విపత్తు సంభవించింది. ఫలితంగా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. భవిష్యత్తులో కూడా

మిగతా... 2లో

# రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలన

**పేపర్ లీక్ ఘటనలో ప్రభుత్వ పెద్దల ప్రమేయం**

**తెలంగాణకు కేసీఆర్ నుంచి విముక్తి కల్గించాలి**

**బిజెపిలో చేరిన బాన్సువాడ బిఆర్ఎస్ నేతలు**

**కండువా కప్పి ఆహ్వానించిన తరుణ్ చుగ్, బండి**

**పోచారం మంత్రిగా అవినీతి పరుడన్న బండి**



హైరాబాద్,ఏప్రిల్19(ప్రజా మంటలు) : రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలన నడుస్తోందని బీజేపీ తెలంగాణ ఇన్ చార్జ్ తరుణ్ చుగ్ అన్నారు. లక్షలాది నిరుద్యోగుల జీవితాలతో కేసీఆర్ సర్కార్ ఆటలాడుతోం దన్నారు. టీఎస్ పీఎస్ సీ పేపర్ లీక్ ఘటనలో ప్రభుత్వ పెద్దల ప్రమేయం ఉందని ఆరోపించారు. ఈ కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి కేటీఆర్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బాన్సువాడ నియోజకవర్గం నుంచి భారీగా కార్యకర్తలు

మిగతా... 2లో

## మహబూబాబాద్ జిల్లాలో
# కరోనా కలకలం

**14మంది విద్యార్థులు..4గురు టీచర్లకు పాజిటివ్**

**15రోజుల్లో నాలుగు హాస్టళ్లలో 45మందికి కరోనా**




మహబూబాబాద్,ఏప్రిల్19(ప్రజా మంటలు) : జిల్లాలో కరోనా కలకలం రేపుతోంది. మహబూబాబాద్ జిల్లాలోని వివిధ హాస్టళ్లలో కరోనా ఘంటికలు మోగుతున్నాయి. 15 రోజుల్లో నాలుగు హాస్టళ్లలో 45 మందికి కరోనా సోకింది. దీంతో పిల్లలు మానసికంగా బాధపడుతూ పరీక్షలు సరిగ్గా రాయలేకపోతున్నారు. గార్ల మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 14 మంది విద్యార్థులు

మిగతా... 2లో



## ధాన్యం సేకరణకు
# గోనె సంచుల సవాల్

**ఒకేసారి ధాన్యం వస్తే తరలింపు కష్టమే**

**ప్రణాళిక సిద్ధం చేస్తున్న పౌరసరఫరా అధికారులు**

2లో

# దళిత బంధు తరహాలో బీసీ బంధు

**బిసిల బతుకులు మారలేదన్న భట్టి**

**సిఎం కెసిఆర్‌కు భట్టి బహిరంగ లేఖ**



పెద్దపల్లి,ఏప్రిల్19 (ప్రజా మంటలు) : దళిత బంధు తరహాలో బీసీ బంధు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. స్వరాష్ట్రంలో మార్పు వస్తుందనుకున్న వారిలో నిరాశే మిగిలిందని చెప్పారు. 2014, 2015 నుంచి 2 లక్షల కోట్ల బడ్జెట్ లో పెద్దఎత్తున నిధులు వస్తాయని భావించినా.. ఆశించిన స్థాయిలో బలహీన వర్గాలకు అందలేదన్నారు. కేవలం ఐదు శాతం నిధులను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. చివరకు కేటాయించిన నిధులను కూడా విడుదల చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాద యాత్రలో భాగంగా పెద్దపల్లి మండలం మరెడుగొండ లో మీడియాతో మాట్లాడుతూ భట్టి ఈ కామెంట్స్ చేశారు.



## నిరుద్యోగ మార్చ్
# ఢిల్లీలో చేయాలి


**పదివేల ఉద్యోగాలను కూడా పనిచేయని బిజెపి**

**మండిపడ్డ మంత్రి జగదీశ్ రెడ్డి**

సూర్యాపేట,ఏప్రిల్ 19 (ప్రజా మంటలు) : ఉద్యోగల భర్తీపై తాము చర్చకు సిద్ధమేనని, ఇందుకు కాంగ్రెస్,

మిగతా... 2లో

## ప్రజానాడి




# సామాన్యుల సమస్యలపై స్పందించని బిజెపి

**బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో వినోద్ కుమార్**



రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్19(ప్రజా మంటలు) : సామాన్యులు ఎదుర్కొనే సమస్యలపై స్పందించని బీజేపీ నాయకులు మత రాజకీయా లకే ప్రాధాన్యం ఇస్తున్నారని రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధిపై కాకుండా అరాచకాల వైపే బీజేపీ దృష్టిని సారిస్తుందని మండిపడ్డారు. ప్రజలకిచ్చిన హామీలను పరిష్కరించారని, ఆసరా

మిగతా... 2లో

## అమిత్‌షాకు
# నేను ఫోన్ చేశానా?

- నిరూపిస్తే రాజీనామా చేస్తా
- సువేందుకు సవాల్ విసిరిన మమతా బెనర్జీ



కోల్‌కతా,ఏప్రిల్19(ప్రజా మంటలు) : కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఫోన్ చేసి మాట్లాడినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సవాల్ విసిరారు. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) జాతీయ పార్టీ హోదా కోల్పోవడంతో దానిని పునరుద్ధరించాలంటూ అమిత్ షాకు మమతా బెనర్జీ ఫోన్ చేశారంటూ బీజేపీ నేత సువేందు అధికారి మంగళవారం ఆరోపించారు. సువేందు వ్యాఖ్యలపై మమత స్పందించారు.' సువేందుకు మాటలకు నేను ఆశ్చర్యపోయాను.. షాక్ అయ్యాను.

మిగతా... 2లో

## నల్లగొండ సభపై సమాచారం లేదు

**మొదటి పేజీ తరువాయి..**

వెళ్లనని నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. టీపీసీసీ ఆధ్వర్యంలో ఈ నెల 21న నల్లగొండలో నిరుద్యోగ నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మీడియాలో వార్తలు చూసిన అనంతరం తనకు తెలిసిందన్నారు. హైదరాబాద్‌లో ప్రియాంకగాంధీ సభ ఎప్పుడు ఉన్నా నల్లగొండ నుంచి భారీగా కార్యకర్తలను తరలించడానికి తనవంతుగా ప్రయత్నిస్తానని అన్నారు. నిరసన దీక్షకు వెళుతున్నారా అని విలేకరులు ప్రశ్నించగా, దీక్షపై తనకు ఇప్పటివరకు ఎలాంటి సమాచారం రాలేదని, తాను వెళ్లడం లేదని స్పష్టంచేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి వివాదం తనకు తెలియదన్నారు. నిరుద్యోగుల సమస్య మీద కాంగ్రెస్ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.

### సామాన్యుల సమస్యలపై
## స్పందించని బిజెపి

**మొదటి పేజీ తరువాయి..**

పింఛన్లను సీఎం కేసీఆర్ఘనీయంగా పెంచారని వెల్లడించారు. ఎంపీగా తాను రాజేశ్వర్‌రావు ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించానని వివరించారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా రాష్ట్రంలో అనేక మార్పులు వస్తున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి గురించి కాకుండా కుటుంబం గురించి మాట్లాడుతుండడం దురదృష్టకరమని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల్లో జరిగిన అభివృద్ధి, తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని పరిశీలించాలని బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు సూచించారు. పుల్వామ దాడి మోదీ వైఫల్యమేనని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షాకు నేను ఫోన్ చేశానా?

**మొదటి పేజీ తరువాయి..**

తృణమూల్ జాతీయ పార్టీ హోదా గురించి అమిత్ షాకు ఫోన్ చేసినట్లు నిరూపిస్తే నేను రాజీనామా చేస్తా' అని అన్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలోకి ఫిరాయించిన సువేందు అధికారి అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్రటేరియట్‌లో మీడియాతో మాట్లాడిన సందర్భంగా మమత ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా కలిసివచ్చేందుకు ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రయత్నాలపైనా మమతా బెనర్జీ మాట్లాడారు. 'కొన్నిసార్లు మౌనం బంగారం. ప్రతిపక్షం కలిసి కూర్చోని మాట్లాడుకోదని అనుకోవద్దు. మేమంతా కలిసే ఉన్నాం. అందరూ ఒకరితో ఒకరు సంబంధాలు కొనసాగిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు గాలివానలా జరుగుతుంది' అని అన్నారు.

### నిరుద్యోగ మార్చ్
## ఢిల్లీలో చేయాలి

**మొదటి పేజీ తరువాయి..**

బీజేపీ సిద్ధమేనా? అని విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి సవాల్ విసిరారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పదేళ్ల నుంచి పదివేల ఉద్యోగాలను భర్తీ చేయలేకపోయారని, నిరుద్యోగ్ మార్చ్ అంటూ హడావుడి చేయడం ముమ్మాటికి నిరుద్యోగులను వంచనకు గురి చేయడమే నన్నారు. నిరుద్యోగ మార్చ్ చెయ్యాల్సి వస్తే అది గల్లీలో కాదని ఢిల్లీలో చేయాలని సూచించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం జడ్పీ చైర్‌పర్సన్ దీపికా, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు గాధరి కిశోర్, శానంపూడి సైదిరెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, ఇక్కడ చేసేది రాజకీయ నిరుద్యోగ మార్చ్ అంటూ సెటైర్లు వేశారు. అధికారంలోకి వస్తే ఏటా 2కోట్ల ఉద్యోగాల భర్తీ అంటూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన మోదీకి వ్యతిరేకంగా మార్చ్ నిర్వహించాలన్నారు. ఉద్యోగాల భర్తీ దేవుడెరుగు సంవత్సరానికి 2లక్షల మంది ఉద్యోగులను వీధినపడేసిన ఘతన మోదీ అంటూ విమర్శించారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాంగ్రెస్ దిక్కుమాలిన పార్టీగా మారిందని, అలాంటి పార్టీకి తెలంగాణలో ఉన్నది నాలుగే ఈకల న్నారు. ఆ నాలుగు ఈకలు కూడా ఎవరిగోలలో వారే ఉన్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ ఆడుతున్న క్షుద్ర రాజకీయాలతో లీకేజీల ప్రహసనం ఓ భాగమని ఆయన మండిపడ్డారు. దేశాన్ని ఏలుతున్న పార్టీకి రాష్ట్రంలో అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి లీకేజీలో అడ్డంగా దొరికిపోయాడంటూ ధ్వజమెత్తారు. తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ బీజేపీకి బీ టీంగా పని చేస్తోందంటూ విమర్శలు గుప్పించారు.

## దళిత బంధు తరహాలో బీసీ బంధు

**మొదటి పేజీ తరువాయి..**

ఆత్మగౌరవంతో తలెత్తుకుని నిలబడే తెలంగాణను రాష్ట్ర ప్రజలు ఆశించారని, బడుగు, బలహీన వర్గాలు ఆశించిన తెలంగాణ ఇది కాదని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 54 శాతం ఉన్న బీసీలను ఉదహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దళిత బంధు తరహాలో బీసీ బంధు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాసిన బహిరంగ లేఖను మీడియా ఎదుట మల్లు భట్టి విక్రమార్క విడుదల చేశారు.

## చైనా వెనక్కి..

**మొదటి పేజీ తరువాయి..**

చైనా జనాభా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. జననాల రేటు తగ్గడం, ప్రస్తుత ఉద్యోగ, కార్మిక వర్గంలో అధిక వయసుగలవారు ఉండటం వంటి కారణాల వల్ల జనాభా తగ్గవచ్చు. జననాల రేటును పెంచేందుకు చైనాలోని వివిధ రాష్ట్రాలు ప్రణాళికలను ప్రకటిస్తు న్నాయి. అయినప్పటికీ సత్ఫలితాలు రావడం లేదు.

ఇదిలావుండగా, భారత దేశంలో 2011 నుంచి జనాభా లెక్కల సేకరణ జరగలేదు. దేశ జనాభా గురించి అధికారిక లెక్కలు లేవు. దశాబ్దానికి ఒకసారి జనాభా లెక్కలను సేకరించవలసి ఉంది. షెడ్యూలు ప్రకారం 2021లో జనాభా లెక్కల సేకరణ జరగవలసి ఉన్నప్పటికీ, కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఆ పక్రియ వాయిదా పడింది. ఈ క్రమంలో ఐక్యరాజ్య సమితి స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ 2023 పేరుతో జనాభా లెక్కలను విడుదల చేసింది. అందులో ప్రపంచంలోని అన్ని దేశాలకంటే భారతదేశ జనాభానే ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. జనాభాలో చైనాను దాటిన భారత్.. అత్యధిక జనాభా కలిగిన దేశంగా అగ్రభాగాన నిల్చింది. ప్రస్తుతం చైనా జనాభా 142.57 కోట్లు ఉంటే.. భారత్ జనాభా 142.86 కోట్లకు చేరుకుంది. అయితే, భారత్.. చైనా జనాభాను ఎప్పుడు దాటిందో మాత్రం స్పష్టం చేయలేదు. ఐక్యరాజ్య సమితి బుధవారం విడుదల చేసిన లెక్కల్లో.. ఈ ఏడాది మధ్యలోనే 29 లక్షల జనాభాతో భారత్ చైనాను అధిగమించినట్లు తెలిపింది. అయితే, గతంలో ఎన్నడూ భారత్ చైనా జనాభాను అధిగమించలేదు. జనాభా పరంగా భారత్, చైనా దేశాల తర్వాత 340 మిలియన్ల జనాభాతో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా మూడో స్థానంలో నిలిచినట్లు ఐక్యరాజ్య సమితి నివేదికలో వెల్లడించింది.

### మహబూబాబాద్ జిల్లాలో
# కరోనా కలకలం

**మొదటి పేజీ తరువాయి..**

నలుగురు ఉపాధ్యాయులకు కరోనా పాజిటీవ్‌గా నిర్ణారణ అయింది. బాధితులను అక్కడే క్వారంటైన్ చేసి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు తొర్రూరు సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో 8 మంది విద్యార్థులకు కరోనా పాజిటీవ్‌గా నిర్ధారణ అయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ప్రధానంగా విద్యాసంస్థల్లో ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. హాస్టల్‌లో అస్వస్థతకు చెందిన ముగ్గురు విద్యార్థులను ప్రాథమిక చికిత్స కేంద్రానికి తీసుకువెళ్లగా.. అందులో ఇద్దరికి పాజిటీవ్ వచ్చింది. దీంతో హాస్టల్‌లో ఉన్న విద్యార్థులందరికీ పరీక్షలు చేయగా 14 మంది విద్యార్థులు, నలుగురు సిబ్బంది.. మొత్తం 18 మందికి కరోనా సోకినట్లు నిర్ధారణ అయింది. వారిని వెంటనే క్వారంటైన్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలినవారికి కూడా పరీక్షలు నిర్వహిస్తున్నారు. మరోవైపు తొర్రూరులోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైనా విద్యార్థులను ఆస్పత్రికి తరలించి పరీక్షలు చేయగా కొంతమందికి కరోనా పాజిటీవ్ వచ్చింది. మొత్తం స్కూల్లో ఉన్న 70 మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా వారిలో 8 మంది విద్యార్థులు, ఒక టీచర్‌కు పాటిటీవ్‌గా నిర్ణారణ అయింది. దీంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. వేసవి ఆరంభం ఏప్రిల్ నుంచే విద్యార్థులకు వార్షిక పరీక్షలు జరుగుతున్న క్రమంలో భౌతిక దూరం పాటించకుండ సామూహికంగా ఉండే హాస్టళ్లలోనే కరోనా పరీక్షలు పెడుతోంది. మూకుమ్మడిగా వాష్‌రూంలు, టాయిలెట్‌లు, కిచెన్‌లు కలిసి వాడడం, ఒక్కొ గదిలోనే విద్యార్థులు కలిసిమెలిసి ఉండడం.. అపరిశుభ్రత వెరసి కరోనా వ్యాప్తికి కారణమని వైద్యా ఆరోగ్యశాఖ ఉద్యోగులు అనుమానిస్తున్నారు. హాస్టళ్లలో మాత్రం దగ్గు, జలుబు, జ్వరం లాంటి లక్షణాలు వెలుగులోకి రాగానే అప్రమత్తమై సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇస్తున్నారు. దీంతో వెంటనే అధికారులు అప్రమత్తం కావడం, ప్రత్యేక క్యాంపు నిర్వహించి కరోనా టెస్టుల ద్వారా పాజిటివ్ వచ్చిన వారికి ఐసో లేషన్ గదిలో ఉంచడం, ప్రత్యేక వైద్యం అందించడంతో పాటు స్థానిక మునిసిపల్, గ్రామపంచాయతీల ద్వారా ఆయా హాస్టళ్లలో బ్లీచింగ్ చల్లించి క్లాస్ రూంలు, వాష్‌రూంలు, టాయిలెట్‌లు, శుభ్రం చేయడం, ఒకశాతం హైపోక్లోరైడ్ పిచికారి చేయడం లాంటివి చేపడుతూ.. కరోనా వ్యాప్తికి అడ్డుకట్ట వేస్తున్నారు.

## రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలన

**మొదటి పేజీ తరువాయి..**

బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి తరుణ్ చుగ్, బండి సంజయ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన తరుణ్ చుగ్ తెలంగాణకు కేసీఆర్ నుంచి విముక్తి కల్గించాలన్నారు. కేసీఆర్ నుంచి విముక్తి కల్గించే వరకు తమ పోరాటం ఆగబోదన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని.. కేసీఆర్ నయా నిజాం పాలనపై జనం వ్యతిరేకత ఉందన్నారు. నవంబర్లో కేసీఆర్ రిటైర్మెంట్ కానున్నారని చెప్పిన తరుణ్ చుగ్.. రేవంత్ రెడ్డి యాత్ర ఎవరి కోసం చేస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీ దగ్గర విజన్ ఉందని.. అందుకే జనం తమ వైపు చూస్తున్నరని తెలిపారు. అబద్దాలు చెప్పడంలో సీఎం కేసీఆర్ నంబర్ వన్ అని బండి సంజయ్ అన్నారు. టీఎస్ పీఎస్ సీ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ ను బర్తరఫ్ చేయాలని.. నష్టపోయిన అభ్యర్థులకు లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. సిట్ పై తమకు నమ్మకం లేదని.. సిట్టింగ్ జడ్జిపైనే నమ్మకముందన్నారు. టీఎస్ పీఎస్ సీ ఘటనపై వెనక్కి తగ్గేది లేదని.. పోరాటం ఇంకా ఉధృతం చేస్తామనిహెచ్చరించారు. రాష్ట్రంలో, బాన్సువాడలో కుటుంబ పాలన నడుస్తోందన్నారు బండి సంజయ్. రాష్ట్రంలో అన్నింట్లోనూ స్కాంలేనని ఆరోపించారు. తానెప్పుడూ బూతులు మాట్లడలేదని.. తెలంగాణ భాషలో మాత్రమే మాట్లాడినట్లు ప్పారు. భాషలో తనకు కేసీఆరే గురువని బండి సంజయ్ అన్నారు. ఏప్రిల్ 23న అమిత్ షా పార్లమెంట్ ప్రవాస్ లో భాగంగా చేవెళ్లకు వస్తున్నారని చెప్పారు.. అదే రోజు సాయంత్రం బహిరంగ సభలో అమిత్ షా పాల్గొంటారని తెలిపారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ పాలన నడుస్తోందని బండి సంజయ్ విమర్శించారు. బాన్సువాడ ప్రజల సొమ్మును అడ్డగోలుగా పోచారం, ఆయన కొడుకులు దోచుకుంటున్నారని ఆరోపించారు. స్టేషనరీ కుంభ కోణంలో చంద్రబాబు కేబినెట్ నుంచి మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి బర్తరఫ్ అయ్యారని.. అప్పుడే ఆయనకు అవినీతి మంత్రిగా పేరుందని ఆరోపించారు. ఒక్కసారి బాన్సువాడ ప్రజలు ఆలోచించాలని.. బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. నీతివంతమైన పాలన కావాలంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. అబద్దాలు చెప్పడంలో సీఎం కేసీఆర్ నంబర్ వన్ అని బండి సంజయ్ అన్నారు . టీఎస్ పీఎస్ సీ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ ను బర్తరఫ్ చేయాలని.. నష్టపోయిన అభ్యర్థులకు లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. సిట్ పై తమకు నమ్మకం లేదని.. సిట్టింగ్ జడ్జిపైనే నమ్మకముందన్నారు. టీఎస్ పీఎస్ సీ ఘటనపై వెనక్కి తగ్గేది లేదని.. పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అప్పులకుప్ప సింగరేణి..

**మొదటి పేజీ తరువాయి..**

ద్యోగులకు కోత విధించిందని వెల్లడించారు. 2014లో 14 వేల కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉంటే ఆ సంఖ్య ఇపుడు 30 వేలకు పైగా పెరిగింద న్నారు. 16 వేలకు పైగా కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించుకుని కార్మికుల శ్రమదోపిడి చేస్తుందని విమర్శించారు. సివిల్, ఎలక్ట్రికల్,శానిటేషన్, నర్సింగ్, వెయికిల్ మెయింటనెన్స్, లోడింగ్, అన్ లోడింగ్ కానీ ట్రాన్స్ ఫోర్ట్ అన్ని ఔట్ సోర్సింగ్ కు ఇచ్చారని చెప్పారు. సింగరేణికి ప్రభుత్వం 25 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సిఉందన్నారు. 2014 లో 3500 కోట్ల రూపాయల బ్యాంక్ బ్యాలెన్స్‌తో సింగరేణి కొనసాగేదని... కానీ ఈ రోజు సింగరేణి తీసుకున్నటువంటి అప్పులు ,చెల్లించాల్సిన బకాయిలు 10 వేల కోట్లు దాటిందన్నారు. సింగరేణికి రావాల్సినటువంటి బకాయిలు పలు బొగ్గు కొనుగోలుదారుల నుంచి 4 వేల కోట్లు రావాలన్నారు. టీఎస్ జెన్ కో నుంచి 2600 కోట్లు, టీఎస్ ట్రాన్స్ కో నుంచి దాదాపు 18 వేల కోట్లు రావాలన్నారు. బొగ్గుసరఫరా, విద్యుత్ అమ్మకాల ద్వారా గానీ సింగరేణికి వడ్డీతో కలిపి 25 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నుంచే రావాలన్నారు. బ్యాంకు బ్యాలెన్స్ తో ఉన్న సింగరేణి ఇవాళ అప్పులు చేస్తే కానీ కార్మికులకు జీతాలివ్వలేని పరిస్థితి వచ్చిందన్నారు. సీఎస్సార్ పేరు మీద ప్రతి యేటా 230 కోట్లకు మించి బీఆర్ఎస్ నాయకులు తమ ప్రాంతాల్లో సొంత అవసరాలకు వాడుకుంటున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. డిస్ట్రిక్ట్ మినరల్ ట్రస్ట్ ఫౌండేషన్ కింద బీఆర్ఎస్సోళ్లు 500 కోట్లు ఖర్చు పెట్టించారని తెలిపారు. సింగరేణి ప్రభావిత నియోజకవర్గాల్లో ప్రతి బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కోట్లాది రూపాయలు డబ్బుల ప్రత్యక్షంగా పరోక్షంగా ఖర్చు పెట్టిస్తున్నారని వెల్లడించారు. కరోనా సమయంలో రాష్ట్ర ప్రభుత్వం 40 కోట్లు తీసుకుందని వివరించారు.కోల్ ఇండియా అప్పులు తగ్గుతుంటే సింగరేణి అప్పులు పెరుగు తున్నయని అన్నారు. 2014లో సింగరేణి టర్నోవర్ 12 వేల కోట్లు ఉంటే ఈ రోజు 32,830 కోట్లుగా ఉందని కానీ ప్రభుత్వ లెక్కల ప్రకారం లాభం 1227 కోట్లేనని వెల్లడించారు. టర్నోవర్ తో 2014 తో పోలిస్తే 3 రెట్లు పెరిగినప్పటికీ లాభాల్లో కనిపించడం లేదని విమర్శించారు. సింగరేణి కంటే సీఐఎల్(కోల్ ఇండియా)10 రెట్లు పెద్దదని.. కోల్ ఇండియా అప్పులు 12 వేల కోట్లని.. దీనితో పోలిస్తే సింగరేణి అప్పులు 1200 కోట్లకు మించ కుండా ఉండాలన్నారు. సీఐఐ అప్పులు రోజు రోజుకు తగ్గుతుంటే బీఆర్ఎస్ పుణ్యమా అని సింగరేణి అప్పులు పెరుగుతున్నయని కిషన్ రెడ్డి వెల్లడించారు.

## యాదాద్రి పరిధి విస్తరించాలి

### స్వీయ ఆదాయ మార్గాలు ఆలోచించాలి
### వైటిడిఎ సమీక్షలో అధికారులకు సిఎస్ సూచన

**హైదరాబాద్,ఏప్రిల్19(ప్రజా మంటలు) :** యాదాద్రి టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిని మరింత విస్తరించి, స్వీయ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులకు సూచించారు. బీఆర్‌కే భవన్‌లో వైటీడీఏ, శిల్పారామాల అభివృద్ధిపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం వైటీడీఏ పరిధిలో ఏడు గ్రామాలే ఉన్నాయని, ఈ పరిధిని మరింత విస్తరించాలని సూచించారు. ఇందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. దేవస్థాన పరిసర ప్రాంతాలను, గ్రామాలను అభివృద్ధి పరిచి స్వీయ ఆదాయ వనరులు పెంచుకోవాలన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నిర్మాణం అద్భుతంగా ఉందని, రాబోయే రోజుల్లో తిరుమల తరహాలో మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో దేవస్థానం సంబంధించిన ఆడిట్ నివేదికలను, శిల్పారామాల పనితీరును సమీక్షించారు. సమావేశంలో ఆర్థిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి



నవీన్ మిట్టల్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయశాఖ కమిషన్ అనిల్ కుమార్, వైటీడీఏ వీసీ కిషన్ రావు, యాదాద్రి దేవస్థానం ఈవో గీత, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దేశంలో ఆందోళనకరంగా రాజకీయ హింస

### రాజకీయ లబ్ది కోసం పరస్పర దాడులు
### మతపరమైన ఉద్రిక్తతలకు ప్రోత్సాహం
### వ్యూహాలు పన్నుతున్న ప్రాంతీయ నేతలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్19(ప్రజా మంటలు) :** దేశంలో హింసాత్మక రాజకీయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. దూకుడు రాజకీయాలు పెరిగాయి. తెలంగాణ, ఎపి, బెంగాల్లో గత కొంతకాలంగా పరస్పర దాడులతో రాజకీయాలు వేడెక్కిస్తున్నారు. ప్రధానంగా బిజెపి ప్రాంతీయ పార్టీలున్న చోట ఘర్షణలు సృష్టిస్తోంది. అలాగే ప్రాంతీయ పార్టీలు కూడా బిజెపి పాలనను లక్ష్యంగా చేసుకుని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందులో దాడుల కు కూడా వెనకాడడం లేదు. బెంగాల్లో ఎన్నికలకు ముందు..తరవాతా తృణమూలు దాడులకు తెగించింది. హత్యలకు కూడా వెనకాడలేదు. ఇప్పటికీ బెంగాల్లో హత్యా రాజకీయాలు సాగుతున్నాయి. కర్నాటకలో హిజాబ్ వివాదం తెరపైకి తీసుకుని వచ్చారు. దానిని దేశవ్యాప్తంగా తీసుకుని రావాలని చూశారు. ఇదే పద్దతి ఇప్పుడు తెలంగాణలోనూ మొదలయ్యింది. విమర్శలతో పాటు దాడుల రాజకీయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. మైనార్టీలను బుజ్జగించే ప్రయత్నంలో ప్రతి చర్యను విమర్శిస్తున్నారు. బండి సంజయ్ యాత్రలో దాడులకు తెగించడం, కాంగ్రెస్ తదితర పార్టీలు ఆందోళనలు చేయకుండా




అరెస్టులు చేసి బెదిరించడం వంటి ఘటనలు చూస్తున్నాం. ఇకపోతే శ్రీరామ నవమి వేడుకలు, హనుమజ్జయంతి ఊరేగింపు సందర్భంగా పలు రాష్ట్రాల్లో చోటుచేసుకున్న ఘర్షణలు, రాళ్ల దాడుల ఉద్రిక్తతల ప్రభావం ఇంకా కొనసాగుతోంది. మతపరమైన జెండాలను ఎగురవేయడంతో ఉద్రిక్తత నెలకొంది. యూపిలో సంఘవ్యవరేక శక్తులకు వంతపాడుతున్నారు. సంఘ వ్యతిరేక శక్తులు వాటిని తొలగించే యత్నం చేయడంతో యోగి ప్రభుత్వంపై విమర్శలకు దిగుతున్నారు. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాపై చర్యల తరవాత కొందరు దానికి మద్దతుగా నిలిచిన ఘటనలు ఉన్నాయి. మొత్తంగా శాంతిని కాపాడాల్సిన పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అల్లర్లను ప్రేరేపిస్తున్నాయి. పరస్పరం దాడులకు దిగుతున్నారు. దీంతో ప్రజల్లో భయాందోళనలను సృష్టిస్తున్నారు. ఇలాంటి ఘటనల్లో పోలీసులు స్వతంత్రంగా వ్యవహరిస్తున్నారా అన్నది అనుమానమే. నిజానికి అల్లర్లో ఎవరి ప్రమేయం ఉన్నా కఠినంగా శిక్షించాలి. మరోమారు ఇలాంటి అల్లర్లు, దాడులు, హత్యలు జరక్కుడా చర్యలు తీసుకోవాలి. ఇదిలావుంటే కేంద్రంలోని బిజెపి లక్ష్యంగా ప్రాంతీయ పార్టీలు పోరాడుతున్నాయి. రానున్న సార్వత్రిక ఎన్నికలపై దృష్టి సారించాయి. దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితి పై చర్చించాల్సిన అవసరం ఉందంటూ బెంగాల్ సీఎం, టీఎంసీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ కోరుతున్నారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, మతకల్లోలాల సృష్టికి ప్రయత్నాలు తదితర అంశాలపై చర్చ జరపాలని కోరుతున్నారు. ఆహారం, వస్త్రధారణ, విశ్వాసం, పండుగలు, భాషవంటివాటిని సమాజాన్ని విభజించేందుకు మోదీ ప్రభుత్వం ఉపయోగించు కుంటోందని కాంగ్రెస్ విమర్శిస్తోంది.

### ధాన్యం సేకరణకు
## గోనె సంచుల సవాల్

### ఒకేసారి ధాన్యం వస్తే తరలింపు కష్టమే
### ప్రణాళిక సిద్ధం చేస్తున్న పౌరసరఫరా అధికారులు

**నిజామాబాద్,ఏప్రిల్19(ప్రజా మంటలు) :** జిల్లాలో దదాపు 400కు పైగగానే ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి వడ్లను కొనుగోలు చేయనున్నారు. అయితే ధాన్యం సేకరణకు 1.50 కోట్ల గన్నీ బ్యాగులు అవసరముండగా జిల్లాలో కేవలం 20 లక్షలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే కోతలు మొదలు కాగా ఈ నెలాఖరు, మే నెలలో కేంద్రాల్లోకి ధాన్యం అధికంగా వస్తుంది. అప్పటివరకు గన్నీ బ్యాగులు సరిపడా లేకుంటే ధాన్యం లిఫ్టింగ్‌కు కష్టాలు తప్పేలా లేవు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు మిల్లర్ల నుంచి 30 లక్షల గన్నీ బ్యాగులను సేకరించనున్నారు. ఇవి ఇప్పటికే



ఒకసారి ఉపయోగించినవి కావడంతో అందులో దెబ్బతిన్నవి ఉంటాయి. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యాన్ని కొంటామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. దీంతో యాసంగి ధాన్యం కొనుగోలు విషయంలో కొన్నాళ్లుగా నెలకొన్న అయోమయం నుంచి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు జిల్లా అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు. వారం రోజుల్లో కొనుగోలు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యంగా వడ్ల కొనుగోలుపై దృష్టి సారించడంతో గన్నీ బ్యాగులకొరత నెలకొన్నది. యాసంగి వడ్ల కొనుగోలుపై నెలకొన్న గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో నాట్లు ఆలస్యంగా వేయడంతో కొనుగోలు కేంద్రాలకు పది రోజుల తర్వాత నుంచే ధాన్యం పెద్దఎత్తున రావడం ప్రారంభమవుతుంది. ప్రభుత్వం ఆగమేఘాల మీద ధాన్యం కొనుగోలు చేయాలని చూస్తున్నా ధాన్యం అధికంగా వస్తే లారీలోకి ఏవిధంగా లోడింగ్ చేస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రా లకు పంపిణీ చేస్తే ఏ కేంద్రాలకు సరిపోయేలా లేవు. మరో కోటి గన్నీ బ్యాగులు వస్తే తప్ప సమస్య తీరదు. ఈసారి టెండర్లు ఆలస్యం కావడంతో అవి ఎప్పటికీ సరఫరా అవుతాయనేది స్పష్టత లేదు. సీజన్‌కు ముందే అందుబాటులో ఉంచాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అందుకను గుణంగా ఏర్పాట్లు చేయకపోవడంతో యాసంగి ధాన్యం సేకరణ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రణాళిక సిద్ధం చేశాంధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. గన్నీ బ్యాగులు అవసరం పడతాయని ప్రభుత్వానికి నివేదిక పంపించామని అధికారులు అన్నారు.

## కామారెడ్డి జిల్లాలో మరో మండలం

### పాల్వంచను మండలంగా ప్రకటించిన ప్రభుత్వం

**కామారెడ్డి,ఏప్రిల్19(ప్రజా మంటలు) :** తెలంగాణ రాష్ట్రంలో మరో కొత్త మండలాన్ని ప్రభుత్వం ప్రకటించింది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని పాల్వంచ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ ను విడుదల చేసింది. 10 గ్రామాలతో పాల్వంచ మండలంగా ఏర్పాటు చేసింది. తాజా మండలంతో కామారెడ్డి జిల్లాలో మండలాల సంఖ్య 24 కు చేరింది. ÷ఔతనంగా ఏర్పడిన పాల్వంచ మండలంలో మొత్తం 10 గ్రామాలు ఉండనున్నాయి. ఎల్పుగోండ, వాడి, ఫరిద్ పేట్, బండ రామేశ్వర్ పల్లి, ఇసాయిపేట్, దేవన్ పల్లి, పోతారం గ్రామాలతో పాల్వంచ మండలంగా మారింది. కామారెడ్డి జిల్లాలో మొత్తం 24 మండలాలున్నాయి. 1 బాన్సువాడ, 2 బీర్కూర్, 3 బిచ్కుంద, 4 జుక్కల్, 5 మద్నూర్, 6 నిజాంసాగర్, 7 పిట్లం, 8 నస్రుల్లాబాద్, 9 పెద్ద కొడప్‌గల్, 10 కామారెడ్డి, 11 భిక్నూర్, 12 రాజంపేట, 13 దోమకొండ, 14 మాచారెడ్డి, 15 రామారెడ్డి, 16 బీబీపేట్, 17 తాడ్వాయి, 18 సదాశివనగర్, 19 యెల్లారెడ్డి, 20 గాంధారి, 21 లింగంపేట్, 22 నాగారెడ్డిపేట, 23 డోంగ్లీ, 24 పాల్వంచ.

## లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో ఐబాల్ సేకరణ

**జనగామ ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ జనగామ ఆధ్వర్యంలో రామచంద్రారెడ్డి (72) అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యుల కుమారుడు



శ్రీనివాస్ రెడ్డి అంగీకారంతో కళ్ళ జతను సేకరించి ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ కు పంపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లయన్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.... ఎవరైనా చనిపోయాక ఎనిమిది గంటల లోపు సమాచారం ఇవ్వాలని, ఊరికే మట్టి పాలు కాకుండా, చనిపోయాక కూడా కళ్ళు సమాజాన్ని చూస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జనగామ అధ్యక్షుడు కూతాటి ఉప్పలయ్య, కార్యదర్శి చిదిరాళ్ల బాబు, డీజే, కృష్ణ జీవన్ బజార్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ డమ్ - విద్యా భారతి విద్యాసంస్థలలో ఐఐటి విద్యార్థిని, విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేత

**కొడిమ్యాల ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ విద్యా భారతి విద్యాసంస్థలలో ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సులో మంచి ప్రతిభ



కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ తోపాటు ఐఐటి ఫౌండేషన్ సర్టిఫికెట్లను ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ ఏలేటి మమత నరసింహారెడ్డి గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం దీకొండ అశోక్, ఇక్బాల్ ఖాన్ వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో వేసవి శిక్షణ తరగతులు

**హనుమకొండ ఏప్రిల్ 19 ( ప్రజామంటలు):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతుల శిబిరాలను ఏప్రిల్ 22వ తేదీ నుండి మే 6వ తేదీ వరకు, ఎల్కతుర్తి లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పట్నాయక్ తెలిపారు. ఈ సమ్మర్ గ్రూప్ ప్రోగ్రాం కి స్పార్కిల్స్- 2022-23 పేరుతో పోస్టర్ విడుదల




చేశారు. శిక్షణ తరగతులలో భాగంగా సాంఘిక సంక్షేమ ఏకలవ్య మరియు గిరిజన గురుకుల విద్యాలయాలలో ఎంపికైన 200 మంది విద్యార్థినిలకు క్రాఫ్ట్, మ్యూజిక్, ఫన్ సైన్స్, అండ్ లైఫ్ స్కిల్స్, యందు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీమతి ఎస్. సంధ్యారాణి ప్రాంతీయ సమన్వయ అధికారి వరంగల్ రీజియన్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల (బాలికల), ఎల్కతుర్తి ప్రధానాచార్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రంజాన్ కానుకల పంపిణి చేసిన జడ్పిటిసి డి. లావణ్య రాజేష్

**కోరుట్ల ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** రంజాన్ కానుకలను కోరుట్ల జడ్పిటిసి దారిశెట్టి లావణ్య రాజేష్, గ్రామ సర్పంచ్ దారిశెట్టి రాజేష్ చేతుల మీదిగా



అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేష్ మాట్లాడుతూ.... ముస్లిం సోదరులు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజాం విముక్త చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లడం మేధావుల బాధ్యత

**జనగామ ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితి ఆధ్వర్యంలో మేధావుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల క్షేత్ర సేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ జీ పాల్గొని ప్రసంగించారు. సుదీర్ఘ కాలంగా జరిగిన నిజాం విముక్త స్వాతంత్ర్య పోరాట చరిత్రను విపులంగా తెలియజేశారు. నిజాం అరాచకాలను, వారు చేసి అకృత్యాలను, నిజాం పాలకులపై, రజాకార్ మూఖలపై పోరాడిన వీరుల చరిత్ర, అమరుల త్యాగాలు, స్పూర్తి దాయకంగా ప్రతీ ఇంటికి వాస్తవ చరిత్రను, సాహిత్యాన్ని అందించాలని కోరారు. రాబోయే సెప్టెంబర్ 17 నాటికి ప్రతీ గడపగడపకు ఉద్యమ చరిత్ర, స్పూర్తి చేరవేస్తూ మేధావులు తమ బాధ్యతగా సామూహిక చర్చలు, సభలు, సమావేశాల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావాలని కోరారు. గ్రామాల్లో ప్రజలకు, విద్యార్థులకు, యువతకు భవిష్యత్ మార్గనిర్దేశన చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒక్క అక్షరం లక్ష మెదల్లను కదిలిస్తుంది, మేధావుల మౌనం సమాజానికి ప్రమాదంగా మారుతుందని హెచ్చరించారు. ఈ సంవత్సరం అంతా కూడా నిజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాలను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఇంటిపై జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వేచ్ఛ భావాన్ని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎరువ ప్రభాకర్ రెడ్డి, ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ కల్నల్ బిక్షపతి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ, కోశాధికారి కృష్ణ జీవన్




బజాజ్, వరంగల్ సహ కార్యావహ బాలసిద్దయ్య, యాదగిరి తదితరులతో పాటుగా వివిధ క్షేత్రాల ప్రతినిధులు, సుప్రతిష్ట వ్యక్తులు, మహిళలు, విద్యావంతులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలు, సాహితీవేత్తలు, న్యాయవాదులు, వైద్యులు, వివిధ పాఠశాలలు, కళాశాలల కరెస్పాండెంట్లు, జర్నలిస్టులు, వేద పండితులు, వివిధ వృత్తులకు చెందిన ప్రముఖులు, సంఘ సేవకులు పాల్గొన్నారు.

## సొసైటీ భూములకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలి

**జనగామ ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జనగామ జిల్లా కమీటి ఆధ్వర్యంలో జనగామ మండలంలోని గానుగుపాడ్ గ్రామంలోని గొర్రెల కాపరుల భూములను సందర్శించారు. అనంతరం గొడ్డెటి రాజు అధ్యక్షతన సమావేశం జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోటే దేవేందర్, సాదం రమేష్ లు మాట్లాడుతూ.... గానుగుపహాడ్ శ్రీకృష్ణ గొర్రెల పెంపకందారుల సోసైటీకి అప్పటి ప్రభుత్వం గొర్రెలు మేకలు మేపుకోవడం కోసం 559 జీవో ప్రకారం 1995-96 సంవత్సరంలో గ్రామంలోని సర్వే నెంబర్లు 127, 138, 144 లలో గల 117 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి సొసైటీకి పట్టాదారు పాసు పుస్తకాలు సైతం పంపిణీ చేశారని, చాలా గ్రామాల్లో 559 జీవో అనుసరించి గొర్రెల మేతకు భూములు కేటాయించారని, కానీ తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ధరణితో రికార్డుల్లో ఆ భూములను మాయం చేశారని అన్నారు. ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తున్నామనే పేరుతో మేత, నీరు, షెడ్స్ తదితర సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన భూమిని కూడా దక్కకుండా చేయడం సరైంది కాదన్నారు. గతంలో అధికారులు ఇబ్బందులు పెడితేనే ఎదుర్కొన్నామని తెలిపారు. మరో వైపు రైతులు రానివ్వడంలేదు, ఫారెస్ట్ వాళ్ళు కూడా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు వెంటనే స్పందించి గానుగపాడ్ సోసైటీ భూములతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల సోసైటీ భూములకు వెంటనే కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపిఎస్



జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు, దడిగ సీద్దులు, కూకట్ల ఐలయ్య, కూకట్ల చెంద్రయ్య, ఎడ్ల నర్సయ్య, మల్ల మహేందర్, కేమీడి శ్రీను, దడిగ రవి, జంపన్న, తిరుపతి, మారబోయిన కమలాకర్, కూకట్ల సోమయ్య, అవిశెట్టి గట్టయ్య, కన్నీబోయన కుమార్, వజ్జ మల్లయ్య, రేసు పోసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జనగామకు రానున్న సినీ కవులు అశోక్ తేజ, అందెశ్రీ

**జనగామ ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** జనగామ కవయిత్రి కొక్కొండ జగదీశ్వరి రచించిన నల్లకలువలు, జనారణ్యంలో జింక అనే కవితా సంకలనాల ఆవిష్కరణ సభకు ఈనెల 20న ప్రముఖ సినీ గేయరచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, లోక కవి డాక్టర్ అందెశ్రీ జనగామకు వస్తున్నారని జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్య వేదిక కన్వీనర్ జి. కృష్ణ అన్నారు. బుధవారం జనగామ ఐక్యవేదిక వర్కింగ్ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. కవి, కమిటీ మెంబర్ లగిశెట్టి ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృష్ణ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. గురు వారం సాయంత్రం 4.30 గంటలకు,విజయ ఏసి ఫంక్షన్ హాల్ సభ జరుగుతుందని, కవి పెట్లోజు సోమేశ్వరాచారి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. కవి పానుగంటి రామమూర్తి, కవయిత్రి భండారి విజయ ఇరువురు పుస్తకాలను సమీక్షస్తారని అన్నారు. భూపతి వెంకటేశ్వర్లు, డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, పోరెడ్డి రంగయ్య, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ సి.హెచ్. రాజమౌళి, అయిలా సోమనర్సింహచారి తదితరులు పాల్గొంటారని వివరించారు. కవులు, కళాకారులు, కళా, సాహితి అభిమానులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరైన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కృష్ణ కోరారు.



ఈ కార్యక్రమంలో సభ్యులు పొట్టబత్తిని భాస్కర్, చిలుమోజు సాయికిరణ్, డాక్టర్ వేముల సదానందం, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, అంబాల శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గా జనగామ కవి లగిశెట్టి ప్రభాకర్ నియామకం

**జనగామ ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** శ్రీశ్రీ కళావేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గా జనగామకు చెందిన కవి, నటుడు, వ్యాఖ్యాత లగిశెట్టి ప్రభాకర్ ను నియమించారు. ఈ మేరకు జాతీయ సహాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కట్ల బాగ్యలక్ష్మీ మల్లేష్ బుధవారం నియామక పత్రం జారీ చేశారు. సాహిత్య సాంస్కృతిక కళా సామాజిక సేవా కార్యక్రమాల ప్రోత్సాహం కోసం ఏర్పాటు చేసిన ఐఎస్ఒ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సంస్థ శ్రీ శ్రీ కళావేదికకు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా లగిశెట్టి



నియమించామని, శ్రీశ్రీ కళావేదిక ఆశయాలతో కళావేదిక నిర్వహించు కార్యక్రమాలలో భాగస్వామ్యులు కావాలని నియామకపత్రం లో భాగ్యలక్ష్మీ కోరారు. ఈ సందర్భంగా లగిశెట్టి ప్రభాకర్ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ కార్యదర్శి కొల్లి రమావతి, రాష్ట్ర అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభాకర్ నియామకం పట్ల జనగామ జిల్లా కవులు కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమనర్సింహచారి, చిలుమోజు సాయి కిరణ్ పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, గడ్డం మనోజ్ కుమార్, అంబాల శివనాద్, కొట్టె శ్రీలత, బుదారపు లావణ్య తదితరులు ఉన్నారు.

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని సర్పంచ్ లకు పెండింగ్ లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని లేని యెడల తమ పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని, రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన మండల సర్పంచులు



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

**సికింద్రాబాద్ ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** భోలక్ పూర్ క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బుధవారం యూకేజీ, 5 వతరగతి స్టూడెంట్స్ ఉత్తీర్ణత సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని స్టూడెంట్స్ గ్రాడ్యుయేషన్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా




స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ.... గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం ద్వారా చిన్నారుల్లో నూతనోత్సాహం కలిగి నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. చిన్నారి విద్యార్థుల్లో పఠనాసక్తి కలిగించడానికి, శ్రద్ధాసక్తులు పెరగడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని అన్నారు. కార్యక్రమంలో జోనల్ ఇంచార్జీ బుచ్చిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారి విద్యార్థులతో నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ అందరిని ఆకట్టుకున్నాయి.

## పిల్లలను సర్కార్ బడికే పంపాలి

### బడి బాట ప్రచారంలో మంత్రి తలసాని

**సికింద్రాబాద్ ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** సర్కార్ పాఠశాలలు గతంలో కాకుండా, ప్రస్తుతం అన్ని సదుపాయాలతో అభివృద్ధి చెంది ఉన్నాయని, ఇంగ్లీస్ మీడియంలో కూడ మంచి బోధన లభిస్తున్నందున





తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ అన్నారు. భోలక్ పూర్ మేకల మండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల బడి బాట ప్రచార కార్యక్రమాన్ని బుధవారం మంత్రి ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న సదుపాయాలు, విద్యా భోదన గురించి రూపొందించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో మన బస్తీ-మన బడి పథకం ద్వారా పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను అభివృద్ధి పరిచామన్నారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ వెంకటేశన్ రాజు, ఉన్నత పాఠశాల సాధన కమిటీ కన్వీనర్లు బీ. నర్సింగ్ రావు, ఆర్. రాజు, హెచ్ఎం. మల్లికార్జున రెడ్డి, పుల్లారావు, స్వరూప, లక్ష్మీ, భాస్కర్, రాజు, పాల్గొన్నారు.

## వంగర గురుకుల పాఠశాల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం

**భీమదేవరపల్లి ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** మండలంలోని డాక్టర్ పి.వి. రంగారావు బాలికల గురుకుల వంగర పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ అనపురం రమేశ్ బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు గురుకుల పాఠశాల సమస్యలపై



బుధవారం వినతి పత్రం అందజేశారు. డాక్టర్ పీ.వీ రంగారావు బాలికల గురుకుల పాఠశాలలో సుమారు ఆరువందల విద్యార్థినులు హాస్టల్లో ఉంటున్నారని, వారికి తాగునీటి వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నీటివసతి కోసం వాటర్ టాంక్ ఏర్పాటు చేయాలని కోరారు. వసతి గృహంలో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లు, డోర్లు తదితర అవసరాల కోసం నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. కాగా ఎస్ఎంసి కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ ఆవరణలో బుష్ క్లియరెన్స్, లైట్లు, ఫ్యాన్లు, దోమలు రాకుండా కిటికీలకు మేష్ ల కోసం కమిటీ సభ్యులం చందాలు వేసుకొని పని చేపించామని ఎమ్మెల్యే కు వివరించారు, ప్రస్తుతం ఇంటర్మీడియెట్ వరకు ఉందని, అలాగే డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.



జగిత్యాల జడ్పీ చైర్పర్సన్ దావ వసంతను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లాకు నూతనంగా నియామకం ఐన ఎలక్ట్రిసిటీ డిఈటి గంగారం. వారితో ఉన్న ఏడి కమర్షియల్ వెంకటేశ్వర్లు

# సమస్యలను చర్చించే రాజకీయాలు రావాలి!

భారతీయ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయమే అత్యంత కీలకం. వ్యవసాయంలో ఎగుమతి,దిగుమతుల విధాన సరిగా లేదన్న వాదన ఉంది. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు కూడా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. దేశంలో పండుతున్న పంటలకు డిమాండ్ ఉన్నా సమగ్ర ఎగుమతుల విధానం లేకపోవడం..పంటలను సకాలంలో కొనుగోలు చేసేలా పటిష్ట విధానం నేటికీ లేదు. పంటలు రాగానే అమ్ముడం కోసం రైతులు పడుతున్న యాతన అంతాఇంతాకాదు. మన దేశం నుంచి ఎగుమతి చేసే విధానం రావాలని, దేశాన్ని పంట కాలనీలుగా విభజించాలని, పంటల మార్పిడి విధానం పాటించాలని కెసిఆర్ ఈ మధ్య కాలంలో జాతీయ అంశంగా వ్యవసాయాన్ని తీసుకుంటున్నారు. వ్యవసాయం, నీటి వినియోగంపై బాగా మాట్లాడుతున్నారు. దేశంలో 70 వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. 40 కోట్ల ఎకరాలు సాగవుతున్నాయని అనుకున్నా.. ఇంకా 30 వేల టీఎంసీల నీరు మిగులు ఉంటుంది. ఈ విషయాలు నేను చెప్పినా ప్రధాని మోదీ పట్టించు కోవడం లేదని పలు సందర్భాల్లో కేసీఆర్ వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలో భాగస్వామిగా ఉంటేనే తాము అనుకున్న పనులు జరుగుతాయన్నది కెసిఆర్ బలంగా నమ్ముతున్నారు. బీజేపీ ఏకపక్ష..నిరంకుశ రాజకీయాలను అడ్డుకునేందుకు జాతీయ పార్టీ ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ కేంద్రంతో వచ్చే ఒక తమ ప్రభుత్వమే అని ప్రకటించారు. అప్పుడే దేశంలో తెలంగాణ తరహా వ్యవసాయ విధానం అమలవుతుందని.. రైతులు కష్టాల నుంచి గట్టెక్కుతారని నమ్ముతున్నారు. అయితే కెసిఆర్‌ను రాష్ట్రంలోనూ నిలువరించేం దుకు బిజెపి పావులు కదుపుతోంది. బీజేపీ ఇప్పటికే 'ఒకే దేశం.. ఒకే విధానం' పేరిట అడుగులు వేస్తోంది. ఈ నినాదంతోనే జమిలి ఎన్నికలకు వెళ్లడానికి తొలుత పావులు కదిపినా సాధ్యం కాలేదు. అలా ఎన్నికల్లో ఎక్కువ రాష్ట్రాల్లో గెలిచి.. రాజ్యాంగ సవరణ ద్వారా అధ్యక్ష తరహా పాలనకు తెరతీయాలని భావిస్తోందని రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఈ విషయాన్ని పసిగట్టిన కేసీఆర్.. బీజేపీ నినాదానికి అడ్డుకట్ట వేయడమే కాకుండా జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ శక్తిగా నిలవడానికి పావులు కదుపుతున్నారు.ఈ తాజా పరిణామాలు గమనిస్తే తెలుస్తోంది. అయితే కలిసి వచ్చే ఇతర ప్రాంతీయ పార్టీలను కూడా కలుపుకుని వెళదామనుకున్నా కెసిఆర్‌కు పెద్దగా అండ దొరకడం లేదు. అందుకే ఆయన రైతు నినాదాన్ని ఎత్తుకు న్నారు. ఈ మేరకు బిజెపి యేతర ప్రభుత్వాల సీఎంలతో కేసీఆర్ ఇప్పటికే మంతనాలు జరుపుతున్నా పెద్దగా ఫలితం కానరావడం లేదు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, జార్ఖండ్ సీఎం, జేఎంఎం నేత హేమంత్ సోరెన్ వంటి నేతలతో చర్చలు జరిపినా కార్యాచరణ కానరాలేదు. ఆదానీ



వ్యవహారం, రాహుల్‌పై వేటు వంటి అంశాల కారణంగా అన్ని పార్టీలు అసంతృప్తిగా ఉన్నాయి. అయితే కాంగ్రెస్ విపక్ష పార్టీగా విఫలం కావడం కూడా కలసి వచ్చే అంశం. తెలంగాణ ఉద్యమానికి ముందు కూడా కెసిఆర్ విద్యుత్ బిల్లుల సమస్యతోనే రంగంలోకి దూకి తెలంగాణ సాకారం చేయడంలో విజయం సాధించారు. ఇప్పటికీ ఆయన జాతీయ రాజకీయాల్లో విజయం సాధిస్తామన్న ధీమాతో ఉన్నారు. ఈ క్రమంలో అబ్‌కీబార్ కిసాన్ సర్కార్ నినాదం మోగిస్తున్నారు. అయితే ఇదొక్కట సరిపోదు. కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తున్న ప్రజలను కూడగట్టడం అంత సులవు కాదు. వారందరిని కూడగట్టాలి. బిజెపి విధానాలను వ్యతిరేకించే పార్టీలతో పాటు సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలను కూడా సమీకరించాలి. రైతులను చైతన్యం చేయాలి. ఎగుమతిదిగుమతులపై స్పష్టమైన విధానం ప్రకటించాలి. సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం లక్ష్యంగా ముందుకు సాగాలి. అంటరాని తనం, కుల వివక్ష అంతం కావాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' విధానాల రూపకల్పన జరగాలి. గిరిజనుల ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుక బడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడం లేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికు లకు కనీస వేతనం 18వేలు చెల్లించడం తోపాటు, కార్మిక చట్టాలను పటిష్ట పర్చడం అవసరం.అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించింది.

యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని తెచ్చింది వాజ్‌పారు ప్రభుత్వమే. మన్మోహన్ సింగ్‌తో పాటు రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాలు దాన్ని యధాతథంగా అమలు చేశాయి. సిపిఎస్ రద్దు చేస్తామని 2014లో హామీనిచ్చిన చంద్రబాబు ఆ ఊసే ఎత్తలేదు. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుండాలి. సంపన్నుల కొమ్ముకాసే చర్యల వల్ల కొద్దిమంది కోటీశ్వరులవు తున్నారు.

కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి. అది ప్రత్యామ్నాయ రాజకీయ విధానాల ద్వారానే సాధ్యం.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## ఆకతాయి కుక్కపిల్లలు

హైవేకు పక్కగా ఒక కుక్క కుటుంబం నివసిస్తున్నది . ఒక కుక్క తన భార్య నలుగురు పిల్లలతో కాపురముంటున్నది. రోడ్డుకు పక్కనే అయినప్పటికీ అక్కడ పెద్ద చెత్త కుప్ప అడ్డుగా ఉన్నది . అంతేకాకుండా పక్క పొలాలకు అవసరమయ్యే గడ్డివాము ఉన్నది. పిల్లల్ని మరుగున దాచటానికీ, మెత్తగా గడ్డి పరుపు పరచటానికీ ఈ స్థలం అనువుగా ఉందని తల్లికుక్క భావించింది. పిల్లల్ని కనక ముందే మంచి స్థలం ఎక్కడ ఉన్నదా అని వెతుక్కుంటువుపుడు ఈ స్థలం కనిపించింది . తల్లి కుక్క ఈ స్థలం బాగా నచ్చింది. తన పిల్లలకు ఏ ప్రమాదమూ రాకుండా మరుగ్గా ఉందని



అనుకున్నది.

కానీ మనసులో ఒకే అనుమానం ఉన్నది. పసిపిల్లలుగా ఉన్నపుడు తెలియక హైవే మీదకు వెళ్ళిపోతాయేమో అని భయం ఎక్కువగా ఉన్నది . ' సరేలే అప్పుడు సమస్య వస్తే దానిని పరిష్కరించుకోవచ్చులే, అని అప్పటికి సర్దుకుపోయింది . అలా ఆ కుక్క కుటుంబం ప్రస్తుతం అక్కడ నివసించసాగింది .

పిల్లలు పెద్దగా అవుతున్నాయి. గడ్డివాము చెత్తకుప్పలు దాటి రోడ్డు మీద వేగంగా వెళ్ళే కార్లను , లారీలను , ట్రక్కులను , వ్యాన్లను చూసి ఆశ్చర్యంగా చూస్తుండేవి. అంత వేగంగా ఎలా వెళతాయి అని చూస్తూనే ఉండేవి . నున్నగా జారిపోయేలా ఉన్న రోడ్లను విచిత్రంగా చూస్తూ నోరు వెళ్ళబెట్టేవి తామున్న స్థలమంతా రాళ్ళూరప్పలు , ముళ్ళ చెట్లు గడ్డ పేలికలు చెత్తా చెదారంతో నిండి ఉంటాయి. శుద్ధంగా శుభ్రంగా ఉన్న పెద్ద రోడ్డును చూడటం వాటికి వింతగా ఉండేది.

ఇలా ఆశ్చర్యంగా చూస్తూ ఉండటం చూసిన తల్లి కుక్క పిల్లల్ని హెచ్చరించింది. " రోడ్డు మీదకు వెళ్ళకండి . వేగంగా వచ్చే వాహనాలు మనుషుల్నే గుద్దేసి వెళతాయి. జంతువుల్ని అయితే ఆసలే పట్టించుకోరు. అందుకే రోడ్డు మీదకు వెళ్ళవద్దు చాలా జాగ్రత్తగా ఉండండి.

పిల్లల కెప్పుడూ వద్దన్న పనులే చేయాలని అనిపిస్తుంది కదా ! అప్పటి వరకు రోడ్డు మీదకు వెళ్ళాలని ఆలోచించలేదు. అమ్మ హెచ్చరించే సరికి ఏమిటో చూడాలనుకున్నాయి.

ఒక రోజు నాజగు పిల్లలూ కట్టకట్టుకొని రోడ్డు మీదకు మెల్లగా వెళ్ళాయి. ఆ సమయంలో వాహనాలేమీ రాలేదు ఇంకొద్దిగా ముందుకు వెళ్ళాయి . కాసేపటికి కారు హారన్ వినిపించింది. గబగబా పరిగెత్తుతూ రోడ్డు పక్కకు వచ్చేశాయి . మరల కొద్దిసేపు తర్వాత మెల్లగా రోడ్డు మీదకు నాలుగూ కలిసి వెళ్ళాయి . కొద్ది సేపటికి హారన్ మోత విని పరిగెత్తు కొచ్చేశాయి.

కుక్కపిల్లలకు ఇదొక ఆటగా మారింది . రోడ్డు మధ్య దాకా వెళ్ళడం , వాహనాల హారన్ మోతకు రోడ్డు పక్కకు వచ్చేయడం చేస్తున్నాయి . ఏదో సాహసం చేస్తున్నట్లుగా థ్రిల్లింగ్ గా ఉంది . ఇలాంటి ఆటలు మధ్యాహ్నం సమయంలో ఆడుతూ ఉండేవి . ఆ సమయంలో తల్లి కుక్క ఇంట్లో ఉండదు దానికీ విషయం తెలీదు .

ఉదయం , సాయంత్రాలు ట్రాఫిక్ ఎక్కువగా టాడటు వల్ల ధైర్యం చెయ్యలేదు. ట్రాఫిక్ లో కూడా సాహసం చేద్దమనుకున్నాయి. ఉదయమైతే తల్లి ఇంట్లో ఉంటుంది కాబట్టి సాయంత్రం ప్రయత్నిద్దామనుకున్నాయి.

'బాగా రష్ గా ఉన్న టైములో వెళ్దాం. వెహికిల్ దగ్గరకు వచ్చేటపుడు పరిగెత్తేద్దాం' అని ప్లాన్ వేసుకున్నాయి . సరే అంటే సరే అనుకున్నాయి. 'మనమెంత వేగంగా పరిగెత్తుతామో కార్ల వాళ్ళకు తెలియాలి ' అని నవ్వుకున్నాయి.

సాయంత్రం రోడ్డు మధ్య దాకా వెళ్ళి కూర్చున్నాయి. కొన్ని వాహనాలు వాటిని తప్పుకొని పక్కకు వెళ్ళిపోయాయి .కుక్కపిల్లలకు ధైర్యం వచ్చింది. 'ఓహెూ ! మనల్ని చూసి భయ పడుతున్నారు' అనుకున్నాయి. తమ సామర్థ్యాన్ని చూసి గొప్పగా నవ్వుకున్నాయి.

కార్లు దగ్గరగా వచ్చాక గబుక్కున పక్కకు పరిగెత్తుదాం" అన్నదో కుక్కపిల్ల. దూరంగా ఓ కారు రావటం చూశాయి పిల్లలన్నీ. ధైర్యంగా కూర్చున్నాయి అలాగే. పక్కకు కదలలేదు. కొంచెం దగ్గరకు వచ్చాక పక్కకూ గెంతాయి . అయితే ఆ పక్కనే వస్తున్న మరో కారును అవి గమనించలేదు. డ్రైవర్ సడన్ బ్రేక్ తో కారును ఆపాడు. అప్పటికి తమ ప్రాణాలు పోయాయనే అనుకున్నాయి. గుండెలు ధన ధనా కొట్టుకున్నాయి. చిన్నచిన్న దెబ్బలతో ప్రాణాలు నిలబడ్డాయి.


తల్లి కుక్క పరిగెత్తుకు వచ్చే పిల్లల్ని తీసుకు పోయింది. పెద్దలు చెప్పే మాటలు పిల్లలు తప్పక వినాలి ప్రాణాలతో చెలగాటాలు ఆడకూడదు

- కందేపి రాణిప్రసాద్, సిరిసిల్ల

# పోరాట యోధుడు కోసూరి అమర్నాథ్

### ఏప్రిల్ 20...అమర్నాథ్ ద్వితీయ వర్ధంతి

ఆయన ఒక పోరాట యోధుడు. కార్మిక ఉద్యమ కారుడు. సీనియర్ పాత్రికేయుడు. సీనియర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఉద్యమనేత, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్



ఇండియా మాజీ సభ్యులు.రాజ్యాంగం, కోర్టులు, చట్ట సభలు, రాజకీయ ఘటనలు, సినిమాలు, ట్రేడ్ యూనియన్ ఉద్యమం వంటి అంశాలలో ఆయన ఒక విజ్ఞాన సర్వస్వం.

పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర మండలం మాముదూరు గ్రామంలో రైతు కుటుంబంలో కోసూరి సీతారామరాజు, సుభద్రమ్మ దంపతులకు 1952 సెప్టెంబర్ 15 న అమర్నాథ్ జన్మించారు. అమర్నాథ్ ప్రాథమిక విద్యాభ్యాసం మాముదూరు లో, ఎస్.ఎస్.ఎల్.సి. పోల మూరు హైస్కూల్ లో జరిగిం ది. భీమవరంలో పియుసి పూర్తి చేశారు. అమర్నాథ్ చిన్నతనంలోనే ఇంగ్లీష్ భాషలో గట్టి పట్టు సాధించారు.

ఆయన సోదరులు ఆర్టీసీలో, రైల్వేలో ఉద్యోగాలు చేస్తూ ఏ.ఐ.టి.యు.సి. అనుబంధ కార్మిక సంఘాలలో క్రియాశీల నేతలుగా పని చేయగా, వారి ప్రభావంతో అమర్నాథ్ బాల్యంలోనే వామపక్ష భావ జాలంతో మమేకం అయినారు.

బాల్యం నుండే బ్లిట్జ్ పత్రికను క్రమం తప్పకుండా చదివే అలవాటు చేసుకుని, ఆ పత్రికలో "వక్స్ పాపులీ" కాలమ్ కు ఆరోజుల్లోనే రాస్తుండేవారు.

ఇంగ్లీష్ లో వచ్చిన మార్కుల ఆధారంగాఆయన 1972 ప్రాంతంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఎంపికయ్యారు.

పదేళ్లపాటు న్యూఢిల్లీలో యు.పి.ఎస్.సి.కేంద్ర కార్యాలయం లో ఉద్యోగం చేశారు. ఆయనకు భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ అగ్ర నేతలతో మంచి పరిచయాలు ఏర్పడ్డాయి. సి.పి.ఐ. కేంద్రకార్యాలయం అజయ్ భవన్ తోనూ,ఏ.ఐ.టి.యు.సి. కేంద్రంతోనూ సంబంధాలు ఉండటంతో ఆయనకు కార్మికోద్యమంతో మంచి సాన్నిహిత్యం ఏర్పడింది. కాని ఆరోగ్య కారణాలతో ఆయన ఉద్యోగాన్ని విడిచి ఆంధ్ర ప్రదేశ్ కు తిరిగి వచ్చారు.

1984లో హైదరాబాద్ లో ఆంధ్ర భూమిలో సబ్ ఎడిటర్‌గా చేరారు. విశాఖ పట్టణం, రాజమండ్రి, విజయవాడ కేంద్రాల్లో చీఫ్ సబ్ ఎడిటర్ గా, న్యూస్ ఎడిటర్‌గా పనిచేశారు.హైదరాబాద్ లోనే 2010 ప్రాంతంలో న్యూస్ ఎడిటర్‌గా పదవీ విరమణ చేశారు.

తర్వాత ఎన్.ఎస్.ఎస్. వార్తా సంస్థకు కొంతకాలం పనిచేశారు. కొన్నాళ్ళు ప్రజాతంత్ర వార పత్రికకు కూడా వ్యాసాలు రాశారు.

ఏ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర అధ్యక్షునిగా సేవలు అందించారు. ఐ.జే.యు.జాతీయ కార్యవర్గ సభ్యునిగా, జాతీయ కార్యదర్శిగా పని చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ పాలక మండలి సభ్యునిగా రెండుసార్లు నియమితులు కాగా, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు రెండుసార్లు సభ్యునిగా ఎన్నికయ్యారు. పాత్రికేయులపై దాడులు - వారి భద్రతకు సంబంధించి ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటుచే సిన సబ్ కమిటీకి చైర్మన్ గా పలు చోట్లకు వెళ్ళి, నివేదికలు సమర్పిం చారు. పాత్రికేయుల పై దాడులు జరిగినా, పత్రికా స్వేచ్ఛకు భంగంవాటిల్లినదని భావించినా పిలవని పేరంట మైనా, వెంటనే స్పందించిన కార్యశీలిగా గుర్తింపు పొందారు. ప్రెస్ కౌన్సిల్ కు ఫిర్యాదులు చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని పెద్ద పోరాటం సాగించేవారు. కొన్నేళ్లుగా అధిక టీవీ న్యూస్ చానెళ్లలో అనుభవం గల విశ్లేషకునిగా పాల్గన్నారు.

ఐ.జే.యు.ప్రచురిస్తున్న "స్క్రైబ్స్ న్యూస్" ఆంగ్ల మాస పత్రిక సంపాదకునిగా పని చేశారు. గత పాతికేళ్ళుగా విరామం లేకుండా ఏ.పి.యు.డబ్ల్యు.జే, ఐ.జే.యు, సంబంధించి నివేదికలు, పత్రాలు, తీర్మానాలు, వేజ్ బోర్డుకు వినతి పత్రాలు తయారు చేయడంలో అమర్నాథ్ కీలకపాత్ర పోషించారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సమావేశాల కోసం ఢిల్లీ వెళ్లివచ్చిన అమర్నాథ్ కరోనా బారినపడి, నిమ్స్ ఆసుపత్రిలో చేరి రెండేళ్ల క్రితం ఏప్రిల్ 20న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# దీనజన బాంధవుడు... కొప్పుల ఈశ్వరుడు

### ఏప్రిల్ 20... మంత్రి ఈశ్వర్ జన్మదినం

ఆయన పోరాట యోధుడు. సింగరేణి కార్మిక నేతగా, బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా, జీవితమే పోరాట లక్ష్యంగా దీన జన బాంధవునిగా అయన పేరెన్నిక గన్నారు. అలా అంటే ఆయన ఒప్పుకోరు. ఒక మానవతా వాదిగా, పేదల కష్ట సుఖాలను అర్థం చేసుకున్న వాడిగా, వారిలో ఒకరిగా, వారితో మమేకమై వారి సంక్షేమం కోసం పాటు పడడం, అందులోనే ఆనందాన్ని పొందడమే జీవిత లక్ష్యం అంటారాయన. ఆయనే కొప్పుల ఈశ్వర్. రాష్ట్ర ప్రస్తుత సంక్షేమ శాఖల అధికారుల మంత్రి.

జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామంలో 1959 ఏప్రిల్ 20న కొప్పుల లింగయ్య, మల్లమ్మ దంపతులకు ఈశ్వర్ జన్మించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సింగరేణి సంస్థలో కార్మికుడిగా చేరి, కార్మిక పక్షపాతి అయిన నాయకుడిగా ఎనలేని గుర్తింపు పొందారు. మొదటిసారిగా 1994 లో మేడారం నియోజకవర్గం నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసి, స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. తెరాస అధినేత కెసిఆర్ స్వయంగా ఆహ్వానించిన సందర్భంగా, తన బాట ఉద్యమ బాటేయని తలంచి, తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా , ఉద్యమాలకు నాయకత్వం వహించి 2004లో మేడారం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అధినేతకు విశ్వసనీయ అనుచరునిగా, కెసిఆర్ సూచనపై, ఎమ్మెల్యే పదవికి రాజీనామా సమర్పించి, 2007లో తిరిగి ఉప ఎన్నికలలో గెలుపొందారు. మేడారం నియోజకవర్గం కనుమరుగై, తాను ప్రాతినిథ్యం వహించిన గ్రామాలు చేర్చబడిన, నూతన ధర్మపురి (ఎస్సీ) రిజర్వుడ్ నియోజకవర్గం నుండి, 2009 ఎన్నికలలో టిఆర్ఎస్ పక్షాన పోటీ చేసి విజయలక్ష్మి వివరించారు. అలాగే కేసీఆర్ ఆదేశానుసారం మళ్లీ తన పదవికి రాజీనామా చేసి, 2010లో తిరిగి పోటీ చేసి, తిరుగులేని మెజారిటీతో ,ఘన విజయాన్ని నమోదు చేసుకున్నారు. 2014 రెండవ సాధారణ ఎన్నికలలో తెరాస పక్షాన పోటీ చేసి, ధర్మపురి నుండి మూడవసారి వరుసగా గెలుపొంది, కేసీఆర్ ప్రతిపాదిత స్పీకర్ పదవికి మొగ్గు చూపక, నిరంతరం ప్రజల మధ్యనే ఉండాలని తలంచి, అటు తర్వాత రాష్ట్ర ప్రభుత్వ అ చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరించారు. గత మూడవ సాధారణ శాసనసభ ఎన్నికలలో పోటీ చేసి, వరుసగా ఓటమి ఎరుగని నేతగా, జయకేతనం ఎగుర వేసి, విజయుడై, డబుల్ హ్యాట్రిక్ సాధించి రికార్డు నెలకొల్పారు. పార్టీలో సీనియర్ గా, సౌమ్యుడిగా, కేసీఆర్ కు, ఉద్యమ సహచరునిగా, అత్యంత సన్నిహితులుగా, విశ్వాస పాత్రునిగా , అంతకుమించి వీర విధేయుడిగా, ఉన్న కొప్పుల ఈశ్వర్, స్వామి భక్తి పరాయణతకు, గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వంలో పలు సంక్షేమ శాఖల అమాత్యునిగా ముఖ్యమంత్రి కేసీఆర్, తన నమ్మిన బంటు ఈశ్వర్ కు, పదవిని కట్టబెట్టారు. కుమ్మరి కుంట లో పుట్టి, కొత్తగూడెంలో పెరిగి, సికింద్రాబాద్, రాజోలు, కొత్తపేట, బల్ హార్షా, తదితర ప్రాంతాలు బ్రతుకు తెరువు కోసం తిరిగిన, తన




తండ్రి బ్రతుకు బండి లాగడంతో, పడిన కష్టాలను తెలుసుకుని, అర్థం చేసుకుని, తండ్రి బాటనే ఎంచుకుని, సింగరేణిలో కార్మి కుడిగా చేరారు. 1982 జూలైలో 25న, సీపీఐ ఎంఎల్ సీపీ గ్రూపు నాయకుడు ఎలవర్తి సుబ్బారావు కూతురు కోకిలను, పక్కా ఆషాఢ మాసంలో, గోదావరిఖిలో, కమ్యునిస్ట్ విప్లవోద్యమ నాయకుల సమావేశంలో, అదే వేదికపై, దండలు మార్చుకుని, ప్రమాణ పత్రాల సాక్షిగ, ఎర్ర జెండా నీడలో పార్టీ సిద్ధాంతాలే ప్రాతిపదికగా, విప్లవ గీతాలే వేద మంత్రాలుగా, ఏడడుగులు నడిచి, ఆదర్శ వివాహం చేసుకున్నారు. వేముల పల్లి వెంకట్రామయ్య, కనిగంటి నర్సింహా రావు, భిక్షమయ్య, డి. వి. కఅష్ణారెడ్డి, విఠల్ రెడ్డి, రత్నమాల బజ్జా తారకం తదితరులు వివాహానికి సాక్షులుగా నిలిచారు. అంతేకాదు ఉద్యమంలో మరణించిన స్నేహ లత అనే ఉద్యమ నాయకురాలు పేరును, గత పేరు మార్చి తన సహధర్మ చారిణికి పెట్టడం, ఈశ్వర్ ఆదర్శానికి మరింత వన్నె తెచ్చిన నేపథ్యం. ఏకైక కూతురు నందిని, అల్లుడు అనీల్, మనవడితో, గడపడానికే సమయం చిక్కనంత బిజీగా, ప్రజా ప్రాతినిధ్యం నెరపు తున్నారు.

ఎమ్మెల్యేగా, చీఫ్ విప్‌గా, పలు శాఖల మంత్రిగా, పేదలపై, ప్రత్యేక దష్టితో వూహించని రీతిలో సంక్షేమ కార్యమాలను చేప ట్టారు. కొన్నింటిని సీఎం ప్రశంసించి, ప్రభుత్వ సంక్షేమ కార్య మాలుగా అమలు చేస్తున్నారు కూడా. ప్రధానంగా, జన్మ ఇచ్చిన, తన ఎదుగుదలకు కారణ భూతులైన, తన తల్లదండ్రుల్ని నిరంతరం జ్ఞాపకం చేసుకుంటూ, ఎల్ ఎమ్ కొప్పుల చారిటబుల్ ట్రస్టు పేరున, తద్వారా ఎందరో నిరు పేదలకు పెళ్ళి పెద్దలై, ఖర్చుల భరించి, దగ్గరుండి జరిపించడం, అడిగిన వారికి లేదనకుండా ఆర్థికంగా ఆదు కోవడం నిత్య కఅత్యాలే. సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్.ఓ. సీల ద్వారా రాష్ట్రంలో గరిష్టంగా నిధులు పొందిన ఘనత ఈశ్వర్ దే. కరోనా మహమ్మారి విజఅంభణ సమయంలో, ప్రభుత్వ కార్యక్రమాల తోపాటు, తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో, లక్షలాది రూపాయలు, గల్ఫ్ లో చిక్కుకున్న వారికి, కోరిన వెంటనే, పే టి ఎం ద్వారా ఆదుకున్నారు. తన అనుచరుల ద్వారా సాయం అందించే కఅషి చేశారు. వలస కార్మికుల, కూలీలకు ఆహారం, సామానులు, ఇతర సాయం చేయాలని ఆరాట పడుతున్న వారిని ప్రోత్సహించారు. ఇటీవల ఉగాది పురస్కారాల పేరున ధర్మపురి క్షేత్రంలో ఐదు రోజుల పాటు ఉత్సవాలు స్వంత డబ్బుతో నిర్వహించి, అసెంబ్లీ స్పీకర్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీ, ప్రజాప్రతినిధులు, కలెక్టర్ తదితర అధికారులను భాగస్వాముల గావించి, పేరొందిన కళాకారులను, వివిధ రంగాల సేవకులను గుర్తించి, ఆహ్వానించి కనీ వినీ ఎరుగని రీతిలో 3500మందికి శాలువాలతో సన్మానాలు చేసి, జ్ఞాపికలు అందించడం సామాన్యమైన విషయం ఏమీ కాదు.

ప్రముఖ సింగరేణి గని కార్మికుని స్థాయి నుండి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ శాఖల మంత్రిగా క్రమానుగతంగా జన హఅదయ నేతగా, ఈశ్వర్ ఎదుగుదల క్రమంలో, ఎంతో పట్టుదల, చిత్తశుద్ధి, కార్యదీక్ష దక్షత, అంకితభావం, అన్నింటినీ మించి నిస్వార్ధ సేవ భావం గణనీయ పాత్ర వహించాయి.

బాధను ప్రకటితం చేయకుండా, హర్షానికి ఉప్పొంగి పోకుండా, ఎల్లప్పుడూ చిరు దరహాస వదనారవిందులై, ప్రజా సేవే పరమావధిగా, నిరంతరం ప్రజల మధ్య గడపడమే, అవసరమైన వారికి సేవ చేయడమే. సామాన్యుల సాధక బాధకాలను గమనించి, నేనున్నానని భరోసా కల్పించడమే, జీవిత లక్ష్యమని పదే పదే చెపుతుంటారాయన..



-ఆర్కె సంగనభట్ల
9440595494

# మిత్రులపై అమెరికా నిఘా!

అమెరికాలో అంతో ఇంతో అంతర్గత ప్రజాస్వామ్యమే గాని, అంతర్జాతీయ మానవత్వం బొత్తిగా శూన్యం. ఈ విషయం చరిత్ర పుటల నిండా అమాయకుల నెత్తుటి మరకల రూపంలో కనిపిస్తూనే వుంటుంది. ముఖ్యంగా తన సైద్ధాంతిక శత్రువులైన కమ్యూనిస్టులు, సోషలిస్టులపై అమెరికన్ గూఢచార సంస్థ సిఐఎ (సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ) జరిపించిన అమా నుషాల చిట్టాకు చాంతాళ్ళు చాలవు. అమెరికా మద్దతుతో నడుస్తున్న ప్రభుత్వాల శత్రువులను నడి రోడ్డు మీద ట్రక్కులతో తొక్కించి చంపించిన ఘనత కూడా దాని ఖాతాలో చేరి వుంది. అందు కోసం సైనిక, అర్ధసైనిక మృత్యు దళా లను అది పోషిస్తుంది. ఇరాన్, చిలి, గౌటెమాలా వంటి దేశాలలో ప్రజాస్వా మిక ప్రభుత్వాలను కూలదోయించి మానవ హక్కులను హరించిన గొప్పతనం కూడా అమెరికాదే. ఆయా దేశాల్లోని సైనిక నియంతలను ప్రోత్సహించి అక్కడి ప్రజాస్వామ్య ప్రభుత్వాల గొంతు కోసిన హీన చరిత్ర దానిది. అటువంటి




అత్యంత అమానుష గూఢచర్య శక్తులు కలిగి వున్న అమెరికా ఇప్పుడు తన మిత్ర దేశాల పైన కూడా నిఘా వుంచినట్టు తాజాగా లీకైన దాని రక్షణ శాఖ కార్యాలయ (పెంటగాన్) రహస్య పత్రాలు రుజువు చేస్తున్నాయి. మితిమించి ముదిరిపోయిన అమెరికా స్వార్థ క్రీడకు తనవారు, బయటి వారనే తేడా వుండదనే చేదు వాస్తవం ఒక భయంకర ఉగ్రవాది కంటే అధికంగా భయపెడుతున్నది. అత్యాధునిక సాంకేతిక నిఘా వ్యవస్థలతో అమెరికన్ గూఢచారులు జరిపే దుర్మార్గాలను గురించి చెప్పడానికి తగిన మాటలు లేవంటే ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. అమెరికా నిఘా సంస్థలు ఇప్పుడు ఉక్రెయిన్, ఈజిప్టు, దక్షిణ కొరియా, యుఎఇ (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్) వంటి మిత్ర దేశాల రాజధానులు సహా ప్రపంచమంతటా కోరలు చాచుకొని పని చేస్తున్నాయని తెలియజేసే పెంటగన్ పత్రాలు గత ఫిబ్రవరి మాసాంతం నుంచి మార్చి ఆరంభం వరకు బహిర్గతమయ్యాయని అవి ఇటీవల సామాజిక మాధ్యమాల్లో కనిపిస్తున్నాయని న్యూయార్క్ టైమ్స్ పత్రిక మొన్న గురువారం నాడు తెలియజేసింది. ఈ పత్రాలు ప్రధానంగా ఉక్రెయిన్ యుద్ధం మీద దృష్టి కేంద్రీకరించి నప్పటికీ మిత్ర దేశాల సీనియర్ ప్రభుతాధికారుల మధ్య జరిగిన సంభాషణలు, వారి వ్యూహాలు, పథకాలు, ప్రణాళికలకు సంబంధించి సిఐఎ తన సిబ్బందికి జారీ చేసిన రహస్య ఆదేశాలు కూడా అందులో వున్నాయని న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. 2013లో అడ్వర్డ్ స్నోడెన్ లీక్ చేసిన రహస్య పత్రాలు అంతకు ముందు పన్నెండేళ్ళ (2001 సెప్టెంబర్) క్రితం నుంచి అమెరికన్ గూఢచర్యల్లో కొత్త విధానం అమల్లోకి వచ్చిందని వెల్లడించాయి. విదేశీ ఉగ్రవాద భయంతో అమెరికా తమ గూఢచర్యాన్ని ప్రపంచమంతటికీ వ్యాపింప చేయాలని సంకల్పించినట్టు ఆ పత్రాలు వెల్లడిం చాయి. మిత్ర దేశాలపై సిఐఎ పడగ నీడ పరుచుకోడంపై అమెరికా కూటమి దేశాల్లో అప్పట్లో ఆందోళనలు తలెత్తి తీవ్ర రూపం ధరించాయి. జర్మనీ రాజధాని బెర్లిన్‌లో వేలాది మంది నిరసనకారులు వీధుల్లోకి వచ్చి తమ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. మిత్రులపై నిఘా పెట్టడం తమకు ఎంత మాత్రం ఆమోదం కాదని జర్మనీ ఛాన్స లర్ అమెరికాఅధ్యక్షుడికి స్పష్టం చేశారు.

# క్రీడా రంగంలోనూ తెలంగాణ సత్తా చాటాలి

### యువజన సర్వీసుల శాఖల అధికారులతో మంత్రి సమీక్ష

హైదరాబాద్,ఏప్రిల్19 (ప్రజా మంటలు): క్రీడా రంగంలోనూ తెలంగాణ సత్తా చాటేలా గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించాలని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల



జిల్లా యువజన సర్వీసుల శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో మంత్రి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భవిష్యత్‌లో దేశంలో జరిగే అన్ని క్రీడాం శాలలో తెలంగాణ క్రీడాకారులు ఇతర రాష్ట్రాల క్రీడాకారుల కంటే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పతకాలు సాధించడంలో ముందుండాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని లక్ష్యంతో మండలం, జిల్లా , రాష్ట్రస్థాయిలో సీఎం కప్ నిర్వహించనున్నామని పేర్కొన్నారు. త్వరలో సీఎం కప్ షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటిస్తామన్నారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను విజయవంతం చేసేలా స్వచ్ఛంద సంస్థలను, కార్పొరేట్ కంపెనీలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. గ్రామీణ క్రీడా ప్రాంగణాలను పూర్తికి ప్రత్యేక చొరవ చూపాలని వెల్లడించారు. సీఎం కప్పు నిర్వహణపై త్వరలో ఉద్యోగ సంఘాలు, క్రీడా సంఘాలతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ , రాష్ట్ర క్రీడాశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉన్నతాధికారులు ధనలక్ష్మి, సుజాత, దీపక్, చంద్రారెడ్డి, డాక్టర్ హరికృష్ణ పాల్గొన్నారు.

## కర్నాటక ప్రచారంలో

# తెలంగాణ నేతలు

### స్టార్ కాంపెయినర్ల జాబితా ప్రకటించిన బిజెపి

హైదరాబాద్,ఏప్రిల్19(ప్రజా మంటలు) : తెలంగాణ బీజేపీలో కర్ణాటక ఎన్నికల హడావుడి నెలకొంది. కర్ణాటక ఎన్నికల ప్రచారానికి తెలంగాణ బీజేపీ నేతలు క్యూ కట్టనున్నారు. ఈ మేరకు బిజెపి పలువురి పేర్లను ప్రకటించింది. వీరంతా తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రచారం చేస్తారు. కర్ణాటక ఎన్నికల ప్రచారం కోసం మొత్తం 40 మందితో స్టార్ క్యాంపైనర్లను బీజేపీ ప్రకటించింది. జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి మాజీ మంత్రి డీకే అరుణకు అవకాశం లభించింది. ప్రధాని మోదీ సహా.. స్టార్ క్యాంపైనర్స్ జాబితాలో జేపీ నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షా, యోగీ, నిర్మలా సీతారామన్ ,స్మృతీ ఇరానీ , డీకే అరుణ తదితరులు ఉన్నారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో బీజేపీ నేతలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఎంపీ అర్వింద్, రఘునందనరావు, వివేక్, జితేందర్ రెడ్డి, గరికపాటి , ఇంద్రసేనా రెడ్డి, ఎస్.కుమార్, బండా కార్తీకరెడ్డిలకు బాధ్యతలు అప్పగించారు. తెలుగువారు ఉన్న ప్రాంతాల్లో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, కిషన్ రెడ్డి ప్రచారం నిర్వహించనున్నారు.

## దేశంలో కొత్తగా

# 10,542 కరోనా పాజిటివ్ కేసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్19(ప్రజా మంటలు) : దేశంలో కొత్తగా 10,542 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కేసుల సంఖ్య 4.48 కోట్లుకు చేరింది. ఇందులో 4,42,50,649 మంది బాధితులు మహమ్మారి నుంచి కోలుకున్నారు. మరో 63,562 కేసులు యాక్టివ్‌గా ఉండగా, 5,31,



190 మంది మరణించారు. గత 24 గంటల్లో 8175 మంది కోలుకోగా, కొత్తగా 27 మంది ప్రాణాలు కోల్పోయారు.ప్పటి వరకు నమోదైన పాజిటివ్ కేసుల్లో 0.14 శాతం యాక్టివ్‌గా ఉన్నాయని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది. రికవరీ రేటు 98.67 శాతం, మరణాల రేటు 1.18 శాతంగా ఉందని పేర్కొంది. ఇప్పటి వరకు 220.66 కోట్ల (220,66,27,758) కరోనా వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు వెల్లడించింది.

# జిల్లాలో శనగ రైతుల ఆందోళన

ఆదిలాబాద్,ఏప్రిల్19(ప్రజా మంటలు) : ఉమ్మడి జిల్లాలో శనగ కొనుగోళ్ల వ్యవహారం ఇప్పుడు రైతులను కలవర పెడుతోంది. దీనికి సంబంధించి ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రకటన చేయలేదు. మరోవైపు కాంగ్రెస్, బిజెపిలు ఇప్పటికే ఆందోళనలు నిర్వహించాయి. జిల్లాలో అత్యధికంగా పండించిన శనగ పంట కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్, బిజెపిలు విమర్శిస్తున్నాయి. రెండు రోజుల్లో కొనుగోళ్లు ప్రారంభమ వుతాయని స్పందించిన అధికారులు హామీ ఇస్తున్నారు. మరోవైపు వెంటనే కొరుగోళ్లు ప్రారంభించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..శనగ పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కూడా ఆందోళన చేపట్టారు.

# ఎమ్మెల్యే జీవన్ రెడ్డితో ప్రాణహాని

### మోసం చేసి భూమి లాక్కున్నాడు

### ఓ వ్యక్తి మీడియా ముందు ఆవేదన

హైదరాబాద్,ఏప్రిల్19(ప్రజా మంటలు) : ఆర్మూరు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తనను మోసం చేశారని సామా మహేందర్ రెడ్డి అనే వ్యక్తి ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మాట్లాడిన ఆయన తమ భూమిని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కబ్జా చేసి బెదిరిస్తున్నారని వెల్లడించారు. 2016 లో కొంపల్లిలో తనకు భారీ కమర్షియల్ కాంప్లెక్స్ కట్టిస్తానని నమ్మించి శంకర్ పల్లిలోని పలు సర్వే నెంబర్లు గల 113 ఎకరాల తన స్థలాన్ని మోసపూరితంగా అతని పేరు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. దీంతోపాటు మరో 65 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసి తన ఆధీనంలోకి తీసుకున్నారని ఆరోపించారు. ఇదే విషయంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్సీ కవిత, ఎర్రబెల్లి దయాకర్ రావు దగ్గరకు వెళ్లి తనకు జరిగిన అన్యాయాన్ని చెబితే .. వివాదాలు లేకుండా చూసుకోవాలని జీవన్ రెడ్డిని హెచ్చరించినా పద్ధతి మార్చుకోలేదని చెప్పారు కేసీఆర్ తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆర్మూరు ఎమ్మెల్యేజీవన్ రెడ్డిపై ఈడీ చీఫ్ సెక్రటరీ,కమిషనర్, సీపీలకు వినతి పత్రం ఇచ్చామని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్ స్పందించకపోతే త్వరలోనే గవర్నర్ ను కూడా కలిసి తమ సమస్యను వివరిస్తామని తెలిపారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీల హక్కులు, సామాజిక ఉద్యమాలు,

# ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాలు

(నిన్నటి సంచిక తరువాయి)

ఈ క్లాజు 93వ రాజ్యాంగ సవరణ ద్వారా 2005లో అదనంగా చేర్చబడింది).

రాజ్యాంగం మొదటి సవరణ ద్వారా 15వ ఆర్టికల్‌కు (4) క్లాజు అదనంగా చేర్చబడింది. అలా విద్యారంగంలో రిజర్వేషన్లకు రక్షణ కల్పించడం జరిగింది. మండల కమిషన్ సిఫారసులను అనుసరించి న్యాయస్థానాల తీర్పుల తదనంతరం కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో వెనుకబడిన తరగతుల వారికి 27 శాతం కోటాను రిజర్వేషన్లు కల్పిస్తూ, 2007లో కేంద్ర ప్రభుత్వం యాక్ట్ నెం. 5/2007ను తెచ్చింది. ఆ చట్టంలోని సెక్షన్ 3లో వెనుకబడిన తరగతు లను సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పౌరులుగా కేంద్ర ప్రభుత్వం చేత గుర్తించబడినవారు అని పేర్కొనడం జరిగింది. రిజర్వేషన్ల కోటాను 69 శాతానికి పెంచుతూ తమిళనాడు ప్రభుత్వం ఒక చట్టాన్ని తెచ్చింది. ఆ చట్టం పేరు తమిళనాడు వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల (విద్యాసంస్థల్లో, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు) చట్టం 1993.

తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ చట్టానికి రక్షణ కల్పించడానికి, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోకుండా చూడడానికి 9వ షెడ్యూల్‌లో చేర్చడం జరిగింది. ఈ శాసనాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చడానికి 76వ రాజ్యాంగ సవరణ జరిగింది. వీటన్నిటికి ఆర్టికల్ 46 ప్రాతిపదిక. ప్రాథమిక హక్కుల ఆర్టికల్స్ కన్నా 46వ ఆర్టికల్ అధిక ప్రాధాన్యత గల ప్రాథమిక హక్కులకు సంబంధించినది.

5. బీసీ, ఎస్సీ, ఎస్టీల హక్కులు, రిజర్వేషన్ల గురించి పట్టించుకోలేకపోయిన సామాజిక ఉద్యమాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాలు

సామాజిక, ఆర్థిక, భావజాల, సాంస్కృతిక, సాహిత్య ఉద్యమ కర్తవ్యాల్లో భాగంగా 1990 నుండి దేశ వ్యాప్తంగా ప్రసంగాలు, పర్యటనలు, సంస్థల నిర్మాణాలు, కార్యక్రమాలు చేపట్టినప్పుడు అనేక అవరోధాలు, విమర్శలు ఎదురైనప్పుడు ఆయా సంఘాలను, ఉద్యమాలను, సంస్థలను, వ్యక్తులను చాలా సూటిగా ప్రశ్నించాను. మీరు గత దశాబ్దాల్లో ఉపాధ్యాయ సంఘాలుగా ఎస్సీలు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నప్పుడు ఎదుర్కొనే కుల వివక్ష గురించి, వాళ్ళకు ఇళ్ళు కిరాయికి దొరకక పోవడం గురించి, అందువల్ల వారికోసం ప్రత్యేకంగా క్వార్టర్స్ కట్టించాలని గానీ, స్థానికంగా లేకపోయినా, ఫర్వాలేదు అని గానీ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన డిమాండ్లు, అలాగే ఉద్యోగసంఘాలను, పౌరహక్కుల సంఘాలను, మానవ హక్కుల సంఘాలను, ప్రజాస్వామిక హక్కుల సంఘాలను, ఉద్యమ సంఘాలను, పార్టీలను ప్రశ్నించాను. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను, బ్యాక్‌లాగ్ పోస్టులను నింపాలని, ఆధునిక విద్య, ప్రభుత్వ ఉద్యోగం, భారత రాజ్యాంగ ఆర్టికల్ 21లో పేర్కొన్న జీవించే హక్కు అని, అలా జీవించే హక్కులకు సంబంధించిన ఆర్టికల్స్ పేర్కొంటూ, వాటిని సమర్థిస్తూ రిజర్వేషన్ కోటా నింపడానికి ప్రత్యేక కృషి, ఉద్యమాలు కనపడవు. వాటికోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలు, కుల సంఘాలు, పార్టీలు మాత్రమే ఉద్యమిస్తూ వస్తున్నారు.

6. ఆర్టికల్ 32 ప్రాథమిక హక్కుల పరిరక్షణ మార్గాలు:

1) రాజ్యాంగంలోని ఈ విభాగం ద్వారా ప్రజలకు సంక్రమింప జేయబడిన ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు, సమయోచితమైన రీతిలో సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు. రాజ్యాంగం ఈ మేరకు హామీ ఇస్తుంది.

2) ప్రాథమిక హక్కులను అమలు చేయుటకు సంబంధించి



సమయోచితమైన ఉత్తర్వులను జారీ చేయు అధికారం సుప్రీం కోర్టుకు ఉంటుంది. సుప్రీం కోర్టు ఆ క్రమంలో ఆదేశాలనుగాని, ఉత్తర్వులనుగాని, లేక హెబియస్ కార్పస్, మాండమస్, కో–వారంటో, సర్షియోరరి, ప్రొహిబిషన్ వంటి రిట్ ఆదేశాలను గాని జారీ చేయవచ్చు.

3) ఈ ఆర్టికల్స్‌లోని (1) మరియు (2) క్లాజులలో ఏమి పేర్కొనబడినప్పటికి, క్లాజు (2) క్రింద సుప్రీం కోర్టుకు గల అధికారాలను మరేదైనా హైకోర్టుకు కూడా సంక్రమింపచేస్తూ శాసనము చేయు అధికారం పార్లమెంటుకు కలదు.

4) ఈ రాజ్యాంగంలో సూచించబడిన విధంగా తప్ప, మరొక విధంగా ఈ ఆర్టికల్‌లో ప్రాథమిక హక్కుల పరిరక్షణా హక్కును తీసివేయరాదు.

ఆర్టికల్ 32ఏ: శాసనాల రాజ్యాంగ బద్ధతను 32వ ఆర్టికల్ క్రింద ప్రశ్నించరాదు.

32వ ఆర్టికల్ యొక్క పరిధిని, ప్రభావాన్ని కుదించేందుకు ఉద్దేశింపబడిన ఈ ఆర్టికల్ శ్రీమతి ఇందిరాగాంధీ పరిపాలనా కాలంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 1976లో చేర్చబడింది. జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 1978లో జరిగిన 43వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ ఆర్టికల్ తొలగించబడింది.

7. భారత రాజ్యాంగం ఆర్టికల్ 340

వెనుకబడిన తరగతుల స్థితిగతులను విచారించే నిమిత్తం కమిషన్ నియామకం

1. భారతదేశంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల వారి స్థితిగతులను అధ్యయనం చేయడానికి వారికున్న ఇబ్బందులను, అనుభవిస్తున్న కష్టాలను తెలుసుకోవడానికి, విచారణ చేయడానికి, వారి అభివృద్ధికి కేంద్రం లేక రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను, చేపట్టాల్సిన కార్యక్రమాలను సూచించిన నిమిత్తం ఒక జాతీయ కమిషన్‌ను రాష్ట్రపతి నియమించవచ్చు.

యూనియన్ మరియు రాష్ట్రాల చేపట్టవలసిన చర్యలను సూచించే నిమిత్తం మరియు యూనియన్, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన తరగతుల వారి పురోగతిని, అందించవలసిన గ్రాంట్లను, వాటి మంజూరుకు అవసరమయిన షరతులను సూచించే నిమిత్తం, రాష్ట్రపతి తనకు సమర్థులని నమ్మకం ఉన్న వ్యక్తులను కమిషన్‌గా నియమించాలి. ఆ నియామక ఉత్తర్వులో కమిషన్ అనుసరించవలసిన కార్యక్రమ నియమావళిని నిర్ణయించవచ్చు.

2. కమిషన్ తమకు అప్పగించిన విషయాలపై దర్యాప్తు జరిపి కనుగొనిన వాస్తవాలను, జస్టిఫికేషన్ చూపుతూ తాము ఉచితమని భావించిన సిఫార్సులతో కూడిన నివేదికను రాష్ట్రపతికి సమర్పించాలి.

3. కమిషన్ సమర్పించిన రిపోర్టు నకలును కమిషన్ సూచించిన సిఫార్సులపై తీసుకొన్న చర్యల వివరణల మెమోరాండమ్‌తో సహా రాష్ట్రపతి పార్లమెంట్ ఉభయ సభల ముందు ప్రవేశపెట్టే ఏర్పాట్లు చేయాలి.

వివరణ: ఆర్టికల్ 340 ద్వారా ఇతర వెనకబడిన తరగతుల (ఓబీసీ) స్థితిగతుల గురించి పరిశీలించే కమీషన్ ఏర్పరచబడింది. దీనిని అనుసరించి నెహ్రూ కాలంలో కాకా కాలేల్కర్ ఛైర్మన్‌గా బి.సి. కమిషన్ ఏర్పాటు చేయబడింది. అది సాదించింది ఏమీ లేదు. ఆ రిపోర్టును మూలకు పడేశారు. రిజర్వేషన్లు 1932 నుంచి పూనా ఒప్పందంతో రావలసినవి, కాకా కాలేల్కర్ కమిషన్‌తోనైనా అమలులోకి వస్తాయను కున్నవి నెహ్రూ మంత్రి వర్గంచేత నిరాకరించబడ్డాయి. ఆ తర్వాత 25 ఏళ్ళకు మండల్ కమిషన్ ఏర్పాటు చేయబడింది. వెనుకబడిన వర్గాలు అంటే ఎవరో ఆర్టికల్ మరొకసారి నిర్వచించింది. సామాజికంగాను, విద్యా విషయంగానూ వెనుకబడి ఉన్నవారు ఈ ఆర్టికల్ క్రింద వెనుకబడి వర్గాలవారవుతారు.

(ముగింపు రేపటి సంచికలో)



- బి ఎస్ రాములు
బీసీ కమిషన్ మాజీ చైర్మన్
8331966987

# ప్రకృతి విధ్వంసం సరికాదు

### యోగా శిక్షణ తరగతుల్లో మంత్రి జగదీశ రెడ్డి

సూర్యాపేట,ఏప్రిల్19(ప్రజా మంటలు) : ప్రకృతిపై మానవ దాడి ఎంత మాత్రం సహేతుకం కాదని విద్యుత్ శాఖామంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. తద్వారా మానవ మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చారని చెప్పారు. భారతీయ విలువలే మానవ మనుగడను నిర్దేశిస్తాయని తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సత్యసాయి ధ్యానమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగాశిక్షణా తరగతులను మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. భూమండలంలో అన్ని జీవులు ప్రకృతిపరిరక్షణకు తాపత్రయ పడుతున్నాయని, దానికివిరుద్ధంగా మానవుడు మాత్రం ప్రకృతిపై అన్ని వైపులా దాడులు చేసి తనకు తాను అంతరించే పరిస్థితులు ఉత్పన్నం చేసుకుఉన్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. పైగా సృష్టిలో ఏ జీవికి లేని అహం మనిషిని అవరించిందన్నారు. న్నీ తమకే తెలుసంటూ అహంతో మానవుడు చివరఖారికి దారితప్పి ఆత్మ హత్యలకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. ఆత్మహత్యలు



కూడ ఒక్క మానవ జీవితానికే ఆవరించడం బాధా కరమన్నారు. అటువంటి విపత్కర పరిస్థితుల నుంచి బయట పడేందుకు యోగా ఉపకరిస్తుందని మంత్రి జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. మానవుడు సంఘ జీవీలా కొనసాగితే ప్రశాంత జీవనాన్ని అలవర్చుకోవొచ్చని వెల్లడించారు.

# అంబర్‌పేట అభివృద్ధిపై చర్చిద్దామా?

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి తలసాని సవాల్

హైదరాబాద్,ఏప్రిల్19(ప్రజా మంటలు) : హైదరాబాద్ అంబర్‌పేట నియో జక వర్గంలో జరిగిన అభివృద్ధిపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి మంత్రి తలసాని సవాలు విసిరారు. దమ్మంటే వారం రోజుల్లో ఆలయం ఎదుట చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం బీఆర్ఎస్ అంబర్‌పేట డివిజన్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్ మాట్లాడారు. గతంలో నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్‌రెడ్డి అంబర్‌పేటకు చేసిందేమి లేదని ఆరోపించారు. చర్చకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడిం చారు.

కులాలు, మతాలతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించి రాజ కీయ పబ్బం గడుపుకుంటున్నారని బీజేపీ నాయకులపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కంటే గొప్ప హిందువు ఎవరు లేరని మరోసారి స్పష్టం చేశారు. యాదగిరిగుట్ట వంటి గొప్ప ఆలయ నిర్మాణం, ఆల



యాల అభివృద్ధి, గొప్పగా పండుగలు నిర్వహించిన కేసీఆర్‌కే దక్కు తుందని అన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో 24 గంటల కరెంట్, తాగు నీటి సమస్యను పరిష్కరించారని వెల్లడించారు. ప్రజలు కూడా ఆలోచించాలని పని చేసే వారికి పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు. తెలం గాణ భవిష్యత్ కోసం సీఎం కేసీఆర్ నిరంతరం ఆలోచిస్తారని అన్నారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై దృష్టి

### ఏర్పాట్లు చేస్తున్న పౌరసరఫరాల శాఖ

మంచిర్యాల,ఏప్రిల్19(ప్రజా మంటలు) : పంట చేతికి వచ్చేందుకు ఇంకా సమయం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేస్తున్నారు.. ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రాలకు అవసరమైన గోనె సంచులు సమకూర్చే పనిలో నిమగ్నమయ్యారు. సకాలంలో అన్ని ఏర్పాట్లు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

గత యాసింగితో పోలిస్తే గణనీయంగా వరిసాగు పడిపోయింది. వరి సాగు చేయవద్దనే ప్రభుత్వ ప్రకటనతో జిల్లాలో దాదాపు 70వేల పై చిలుకు మెట్రిక్ టన్నుల పంట దిగుబడి తగ్గినట్లయింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం దొడ్డు రకం ధాన్యం కొనేందుకు సిద్ధపడుతుండగా, సాగుకు దూరంగా ఉన్న రైతులకు తీరని నష్టం వాటిల్లినట్లయింది. యాసంగి సీజన్‌కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 29వేల మంది రైతులు సాగు చేసిన 70వేలకు పైగా ఎకరాల్లో ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

యాసంగి సీజన్‌కు సంబంధించి జిల్లాలో ముందుగా సాగు చేసిన చోట అక్కడక్కడా వరి కోతలు ప్రారంభంకాగా, పూర్తిస్థాయిలో కోతలు చేపట్టేందుకు మరో పక్షం రోజులు పట్టే అవకాశాలు ఉన్నాయి. 200 పైచిలుకు కేంద్రాల ఏర్పాటుయాసంగి ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్‌ల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. ఈ సంవత్సరం పంట దిగుబడి తగ్గినందున సెంటర్ల సంఖ్య తగ్గే అవకాశాలున్నాయి. కోతలు ఊపందుకునే సమయానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# పాడికి హుజూరాబాద్ బిఆర్ఎస్ బాధ్యతలు

### గెల్లు శ్రీనివాస యాదవ్‌ను తప్పించిన అధిష్ఠానం

హైదరాబాద్,ఏప్రిల్19(ప్రజా మంటలు): ఉద్యమకారులకు బీఆర్ఎస్ పార్టీ మరోసారి మొండి చేయి చూపింది. ప్రాణాలకు తెగించి ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను బీఆర్ఎస్ పార్టీ పక్కనపెట్టింది. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు, హుజురాబాద్ ఇంచార్జ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు బీఆర్ఎస్ పార్టీ షాకిచ్చింది. హుజురాబాద్ ఇంచార్జ్ పదవి నుంచి తొలగించింది. ఆ బాధ్యతలను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి అప్పగించింది. ఈ మేరకు బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. ఉప ఎన్నికల్లో పోటీ చేసిన గెల్లు శ్రీనివాస్.. మరోసారి సాధారణ ఎన్నికల్లోను పోటీ చేయాలన్న ఆశలపై నీళ్లు చల్లింది. 2021 నవంబర్ 3న జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున గెల్లు శ్రీనివాస్





యాదవ్ పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఈటెల రాజేందర్ 23, 865 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. అయితే గెల్లు ఓడిపోయినా కూడా..హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ గా ప్రజలతో..పార్టీ కార్యకర్తలతో మమేకం అవుతున్నారు. అయితే ఇటీవలే గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను సీఎం కేసీఆర్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు. గతంలో కాంగ్రెస్ నేతగా ఉన్న పాడి కౌశిక్ రెడ్డి..2018లో పోటీ చేసి ఈటెల రాజేందర్ చేతిలో ఓడిపోయారు. అయితే ఉప ఎన్నికల ముందు బీఆర్ఎస్ లో చేరారు. ఆ తర్వాత కొద్ది రోజులకే పాడి కౌశిక్ రెడ్డికి సీఎం కేసీఆర్ ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం హుజురా బాద్ బీఆర్ఎస్ ఇంచార్జ్ పదవిని కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో హుజురాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కౌశిక్ రెడ్డి పోటీ చేస్తారని తెలుస్తోంది.

## బసవేశ్వర స్వామి జయంతికి ఏర్పాట్లు చేయాలి

**జగిత్యాల ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** ఈనెల 23వ తేదీన అక్షయ తృతీయ రోజున జన్మించిన మహాత్మ బసవేశ్వర జయంతి కార్యక్రమం గురించి బసవేశ్వర కూడలి వద్ద చేయవలసిన పనుల గురించి జగిత్యాల వీర శైవ సమాజం నాయకులు



మంగళవారం జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఒక వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా జరిగే కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖుల వివరాలను చైర్మన్ కు తెలిపారు. అటు జగిత్యాల ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ నరేష్ ను కలిసిన నాయకులు ఒక వినతి పత్రాన్ని అందించారు.

## ఇసుక క్వారీ కౌలు డబ్బులు ఇవ్వడం లేదని రోడ్డెక్కిన రైతులు

**మహాదేవపూర్ ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ శివారులోని కుంట్లం 2వ ఇసుక క్వారీకి ముద్దులపల్లి రైతులు భూములు లీజుకు ఇచ్చారు. 2022, 2023



సంవత్సరానికి గాను కౌలు డబ్బులు రైతులకు ఇవ్వకపోవడంతో టిఎస్ ఎండిసి అధికారులకు ఎన్నిసార్లు రైతులు మొరపెట్టుకున్న స్పందించలేదు. దీంతో రైతులు ఇసుక క్వారీ లోకి లారీలు వెళ్లకుండా నిలిపి ఆందోళన చేయగా రాకపోకలు నిలిచిపోయాయి.

## 'రంజాన్ తోఫా' అందజేసిన మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్

**జగిత్యాల ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకొనే రంజాన్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ప్రజలకు ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా దుస్తులు కౌసర్ మజీద్ ను శాసన సభ్యులు డా. సంజయ్




కుమార్ ఆదేశానుసారం అందజేసిన బల్దియా చైర్మన్ గోలి శ్రీనివాస్. చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధనిక పేద తేడా లేకుండా పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలనే ఉద్దేశముతో ముఖ్యమంత్రి కే.సి.ఆర్. రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. జగిత్యాలలో రంజాన్ పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ క్యాదసు నవీన్, సదర్ రాజ్ మహమ్మద్, మైనారిటీ నాయకులు ఖలీల్ భాయి, మహమ్మద్ మోయిజ్, బబుద్దిన్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**ధర్మపురి ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జైనా అధ్యక్షులు సౌళ్ల నరేష్, జైన గ్రామములో, ధమ్మన్నపేట్ గ్రామంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అయ్యోరి రాజేష్ ఎంపీపి చిట్టిబాబు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. రాజారం గ్రామంలో ధర్మపురి మండల రైతు సమన్వయ



సమితి అధ్యక్షులు సౌళ్ల భీమయ్య, దేవరకొండ మోగిలయ్య వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షులు మూల మోహన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కుక్కలు చిన్న గంగారెడ్డి, సౌదం రాజయ్య, దండవేణి గంగమల్లయ్య, తడుక తిరుపతి, ధమ్మన్నపేట్ సర్పంచ్ పులిశెట్టి మల్లేశం, ధమ్మన్నపేట్ ఎంపీటీసీ తోడేటి గంగాధర్, ధమ్మన్నపేట్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గొల్లపెల్లి సత్తయ్య, అన్ని గ్రామాల వార్డు సభ్యులు, నాయకులు, రైతులు సీఈఓ సాగర్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యాధునిక టెక్నాలజీ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోయిన రెండు ఫోన్‌లను బాధితులకు అప్పగించిన జిల్లా ఎస్పీ

**జగిత్యాల ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** దొంగతనం లేదా పోయిన మొబైల్ ని తిరిగి పొందడానికి సిఈఐఆర్ అప్లికేషన్ ఎంతో దోహదపడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. బుదవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అత్యా ధునిక టెక్నాలజీ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోయిన రెండు ఫోన్ లను బాధితులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దొంగతనానికి లేదా ఫోన్ లను వెతికి పెట్టడానికి కొత్తగా ప్రవేశ పెట్టిన ఈ సిఈఐఆర్ అనే అప్లికేషన్ ద్వారా ఫోన్ ఎక్కడైనా పోగొట్టు కున్న లేదా చోరికి గురైనా అట్టి ఫోన్‌లను వెతికి పట్టుకోవ దానికి ఎంతో చేయూతనిస్తుందని అన్నారు. మొబైల్ ఫోన్ పోతే సంబదిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. 1. మంచాల సతీష్ కుమార్ అనే వ్యక్తి జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడలో కిరణం షాపు నిర్వహిస్తుంటాడు. ఇతను తన మొబైల్ ను తేదీ 13-04-2023 రోజున పోవడం జరిగింది. వెంటనే సదరు వ్యక్తి పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు ఫిర్యాదు చేయడం జరిగింది. నూతన టెక్నాలజీ అయినా సిఈఐఆర్ ని ఉపయోగించి అయొక్క మొబైల్ కోరుట్ల లో ఉన్నదని గుర్తించిన పోలీసులు ఫోన్ ని స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తి ఇవ్వడం జరిగింది. 2. మోతే ప్రభాకర్ అనే వ్యక్తి మన ఊరు మన బడి లో చెందొలి గ్రామం ఎలక్ట్రిషన్‌గా విధులు నిర్వహిస్తుంటారు.






ఇతను తన మొబైల్ ను తేదీ 08-02-2023 రోజున పోవడం జరిగింది వెంటనే అతను గొల్లపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది. నూతన టెక్నాలజీ అయినా సిఈఐఆర్ ని ఉపయోగించి అయొక్క మొబైల్ పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ లో ఉన్నదని గుర్తించిన గొల్లపల్లి పోలీసులు ఫోన్ ని స్వాధీనం చేసుకుని బుదవారం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందించడం జరిగింది.

## విద్యాసంస్థలు, ఫంక్షన్ హాల్, హోటల్స్ తప్పనిసరిగా అగ్నిమాపక శాఖ ద్వారా ఎన్‌ఓసి పొంది ఉండాలి

**జనగామ ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** వేసవిలో అగ్ని ప్రమాదాలు నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ లోని సమావేశ మందిరంలో అగ్నిమాపక, జిల్లా పంచాయతీ, మున్సిపల్, సంబంధిత శాఖల అధికారులతో వేసవిలో అగ్నిప్రమాదాలు నివారించేందుకు చేపట్టాల్సిన విధివిధానాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజల రద్దీ ప్రదేశాలు, ముఖ్యమైన కూడళ్లలో అగ్ని ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజల్లో అవగాహన కలిగించి, నివారణకు తోడ్పాటు అందించాలని ఆయన చెప్పారు ఇందుకు జిల్లా పంచాయతీ శాఖ సహకారం తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు, హోటల్స్, విద్యాసంస్థలు, వ్యాపార వార్తక , పారిశ్రామిక ఏరియాలలో అగ్ని భద్రత పరికరాలను తప్పనిసరిగా అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, విద్యా భవనాలు, ఫంక్షన్ హాల్ తప్పనిసరిగా అగ్నిమాపక శాఖ ద్వారా ఎన్వోసీ పొంది ఉండాలని తెలిపారు, వ్యవసాయ మార్కెటింగ్, పారిశ్రామిక సంస్థలు, అటవీ శాఖల పరిధిలో అగ్ని ప్రమాదాలు నివారించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు, అలాగే ఇండ్లలో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని డబ్బాల్లో మెట్ల మార్గంలో శుభ్రం చేసుకుంటే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. ప్రత్యేకంగా వ్యాపార పారిశ్రామిక విద్య భవనాలు ఫంక్షన్ హాల్ మార్కెట్



యార్డులలో విద్యుత్ భద్రతను ఎప్పటికప్పుడు నిర్ధారించుకుంటే అగ్ని ప్రమాదాలు అదుపులో ఉండే ఆస్కారం ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రజిత, డివిజనల్ పంచాయతీ అధికారి పార్థసారథి, అగ్నిమాపక శాఖ అధికారి కే.మధుకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈత సరదా, విషాదం కాకూడదు

● ఎస్పీ భాస్కర్



**జగిత్యాల ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదం కాకూడదు అని జిల్లా ఎస్పీ ఎగ్గిడి భాస్కర్ గారు సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచిం చారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలు వల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వ ర్యంలో గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిధుల జలాశయాల వద్ద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేసి రానున్న కాలంలో ఎటువంటి ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## పేద ముస్లిం కుటుంబాలకు అండగా "హం సాత్ సోషల్ సర్వీస్"

**జనగామ ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** హం సాత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని గ్రామాల్లో ఉన్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించి మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. సామాజిక సేవకులు, మైనార్టీ నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మారుమూల గ్రామాలే లక్ష్యంగా దేవరుప్పుల, లింగాల ఘనపూర్, జనగామ మండలాలలో పలు గ్రామాల్లో పేద ముస్లిం కుటుంబాలకు దాతల సహకారంతో నిత్యవసర సరుకులు అందించారు. అదే విధంగా ఈ పవిత్ర రంజాన్ మాసంలో హం సాత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలో పలు గ్రామాల్లో ఉన్న మజీద్ లకు ఇఫ్తార్ లో భాగంగా ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం, మజీద్ ఇమామ్లకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా చేపట్టారు. బుధవారం కొలుకొండ,ఆర్టీసీ కాలనీ, పెంబర్తి లాంటి మారుమూల పలు గ్రామాల్లో ఉన్న పేద ముస్లిం కుటుంబాలకు, ఇమామ్లకు నిత్య సరుకులు పంపిణీ చేశారు. జనగామ సామాజిక సేవకులు మహమ్మద్ యాకుబ్ పాషా అలాగే దాతలు సహకరిస్తే రాబోయే రోజులలో హం సాత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఇంకా అద్భుతమైన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు.



మాజీ పార్లమెంట్ సభ్యులు చొక్కారావు కూతురు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సతీమణి రాధిక తల్లి చేన్నడి విజయ అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి, ఉమా దంపతులు. వారి వెంట ఉన్న కౌన్సిలర్ గుర్రం రాము.



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవ వేడుకలు

**కోరుట్ల ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణం అంబేద్కర్ నగర్ లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు కల్వకుంట్ల సంజయ్ హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. దేవాలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన మహా అన్నదానాన్ని డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. అనంతరం ప్రజలతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ ,కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బలిజ పద్మా రాజారెడ్డి, బద్ది మురళి, మాదిగ సంఘ అధ్యక్షుడు చిట్యాల కరుణాకర్ ,చిట్యాల సాయి కృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బలవంతుల సురేష్, చిట్యాల లచ్చయ్య, బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు బలిజ శివప్రసాద్, చిత్తరి ఆనంద్, పొట్ట సురేందర్, చింతామణి ప్రభు, ఆలయ కమిటీ సభ్యులు మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్కతుర్తి లో ఎమ్మెల్యే చేతుల మీదుగా దళిత రత్న అవార్డు తీసుకున్న అల్లకొండ రాజు, అంబాల రవీందర్, ఉపేందర్ లను సత్కరించిన ఎమ్మెల్యే సతీష్ బాబు. పాల్గొన్న ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగడ నగేష్

## కార్యకర్తల సేవలను తప్పనిసరిగా గుర్తిస్తాం

**బీజేపీ నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

**సికింద్రాబాద్ ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీలో చిరకాలంగా ఉంటూ, పార్టీ అభివృద్ధికి విధేయులుగా కష్టపడుతున్న కార్యకర్తల సేవలను తప్పనిసరిగా గుర్తించి, తగిన న్యాయం చేస్తామని బీజేపీ నాయకులు,



హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి దశాబ్దాల తరబడిగా కృషి చేస్తున్న పొట్లకాయల వెంకటేశ్వర్లను ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అభినందించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లుతో ఎమ్మెల్యే కొద్దిసేపు ముచ్చటించారు. బీజేపీకి నిజాయితీగా పనిచేసేవారిని మరిచిపోయేది లేదని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాకా, వీరికి తగిన న్యాయం చేస్తామని హామీనిచ్చారు. ఈసందర్భంగా పొట్లకాయల వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్కతుర్తి లో రోడ్డు ప్రమాదంలో బీఫార్మసీ విద్యార్థి మరణం

**ఎల్కతుర్తి ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రం లోని గ్రానైట్ ఫ్యాక్టరీ ల సమీపంలోని వే బ్రిడ్జ్ వద్ద బుధవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. వల్బాపూర్ లోని ఎస్సారార్ ఫార్మసీ కళాశాలలో చదివే, హుజూరాబాద్



మండలం మాణిక్య పూర్ విలేజ్ కు చెందిన విద్యార్థి మంద ప్రణయ్ (20) అక్కడికక్కడే చనిపోయాడు. స్నేహితుడితో కలిసి బైక్ పై హనుమకొండ కు వెళ్లి ఎగ్జామ్ రాసి తిరిగి వస్తూ ఎల్కతుర్తి వద్ద లారీని ఓవర్ టేక్ చేస్తుండగా ఎదురుగా బస్సు రావడంతో లారీ టైర్ల కింద పడిపోయి మృత్యువాత పడ్డాడు. బైక్ పై వెనకాల కూర్చున్న మరో స్టూడెంట్ ప్రాణాలతో బయటపడ్డాడు.

# అనాధాశ్రమంలో కేక్ కటింగ్ చేసి పెన్నులు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ

**జనగామ ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పెంబర్తి గ్రామానికి చెందిన జనసేన వీర మహిళ మల్యాల హేమ ఆధ్వర్యంలో వర్ధన్




అనాధశ్రమంలో కేక్ కటింగ్ చేసి పెన్నుల పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులను సేవ చేయడం చాలా తృప్తిగా ఉందన్నారు. ఆశ్రమం నిర్వాహకులు కత్తుల లక్ష్మి రవీందర్ చేరదీస్తున్నందుకు అభినందనలు తెలిపారు. సేవ చేసేందుకు ప్రేరణ కల్పిస్తున్న పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్ సంస్థ సభ్యులను ప్రశంసించారు. ఈ కార్యక్రమ మల్యాల శివ దర్శన్, సాయి, సాగర్, జోగు భాస్కర్, రంజిత్, దిలీప్, గుజ్జుల నాలిన్, రోహిత్, జోగు ఉదయ్, నరేంద్ర పవన్ , మను, నాని, ఆలకుంట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వంత ఖర్చులతో గ్రామంలో బలగం సినిమా ప్రదర్శణ

**భీమదేవరపల్లి ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** మండలంలోని మాజీ ప్రధాని స్వగ్రామం వంగరలో రాత్రి కీ.శే. రఘునాయకుల నారాయణ రెడ్డి జ్ఞాపకార్థంగా రఘునాయకుల లీలమ్మ స్వయంగా తన సొంత ఖర్చులతో బలగం



సినిమాను ప్రదర్శించడం జరిగింది. తెలంగాణ యాసలో పల్లెటూరి జీవన విధానంను గ్రామ స్థాయి బ్రతుకులకు అద్దం పట్టేలా ఉందిని సినిమా అన్నదమ్ములు, అక్కచెళ్ళళ్ళు ,తండ్రి కొడుకులు,బావ బావమరుదులు, కుటుంబ సభ్యులు మొత్తం కలిసి చూసే సినిమా బలగం కచ్చితంగా నంది అవార్డు వస్తుంది అని వంగర గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేసారు. ఇట్టి సినిమా ప్రదర్శనకు గ్రామ సర్పంచ్ ఆలూరి రజిత గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ నల్లగోని రాజు, కండె బ్రదర్స్, రమేష్, చక్రపాణి, సుధాకర్, సంజీవ్, స్వామి సహాయ సహకారాలు అందించారు. గ్రామస్తులు భారీగా తరలివచ్చి బలగం సినిమాను తిలకించారు.

# అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవం

**జగిత్యాల ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అనుబంధం అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో సెలబ్రేషన్స్






ఘనంగా నిర్వహించారు. డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సత్యనారాయణ, విశ్వవిద్యాలయ పాలిటెక్నిక్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, అగ్రికల్చర్ కాలేజ్ అసిస్టెంట్ డీన్ భారతి బట్ పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డిప్లమా తర్వాత విద్యార్థులు అన్ని అవకాశాలు వినియోగించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు.

# ముల్కనూర్ డెయిరీ పాల సేకరణ

## లీటరుకు రూ. 4 పెంపు

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ మహిళ సహకార డెయిరీ సభ్యులకు పాల ఉత్పత్తికి అవసరమైన పశుదాలు,ఇతర ధరలు గణనీయంగా పెరుగుతున్నందున మన రైతులను ఆదుకునే సదుద్దేశంతో పాలసేకరణ ధరను సగటున ఒక లీటరుకు రూ.4 పెంచుతూ సమితి పాలకవర్గం నిర్ణయించారు. పెరిగిన పాల సేకరణ ధరలు 21-04-2023 శు



క్రవారం ఉదయం నుండి అమలు జరుగుతుందన్నారు. పెరిగిన పాల ధరను ఉపయోగించుకొని సంఘ పాల సేకరణ పెంచుకొని వివిధ రకాలైన సేవలను వినియోగించుకోవాలని తెలియచేశారు. మన ప్రాంతంలో మహిళలు పరస్పర సహకారంతో డెయిరీని నిర్వహించుకుంటూ తిరిగి లాభాలను సభ్యులకు బోనస్ రూపకంగా పంచుతున్నామని ఈ విధమైన సదుపాయాలను పొందుతూ పాల ఉత్పత్తిని పెంచుకుంటూ కుటుంబాలను ఆర్థికంగా లాభదాయకంగా చేసుకొనుటకు కృషి చేస్తామని తెలియచేసారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**హుస్నాబాద్ ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ తో కలిసి ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామంలో పద్మశాలి చేనేత కమ్యూనిటీ సంఘం భవనానికి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సంఘం భవనానికి 25



లక్షలు మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల సమ్మయ్య, ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ ఎంపీపీ మేకల స్వప్న వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ మాజీ ఎంపీపీ తంగేడ శాలిని సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, స్థానిక సర్పంచ్ కుర్ర సాంబమూర్తి గౌడ్ గారిని శాలువాతో సన్మానించారు. అనంతరం పల్లె దావకాన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ను ప్రారంభించారు. సమావేశంలో ప్రసంగించారు. తెలంగాణకు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు ఏ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు మన తెలంగాణలో అమలు చేస్తున్నట్లు తెలిపారు రోగులకు అందుబాటులో ఉండేందుకు దావకాన నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం సూరారం గ్రామనికి చెందిన బిజెపి పార్టీ యూత్ సభ్యులు 30 మంది కి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను చూసి యువత బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అనంతరం ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించారు. ఎల్కతుర్తి మండల కేంద్రం లోని ఎంపీడీవో ఆఫీస్ వద్ద కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి



కేసీఆర్ ఆడపిల్లకు మేనమామగా మారి ఆడపిల్ల మేనమామ కట్నం కింద లక్ష 116 రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం దళిత రత్న అవార్డులు అందుకున్న అల్లకొండ రాజు, అంబాల రవీందర్, ఉపేందర్, వీఆర్ఏ లను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ ఒడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు వైద్య అధికారులు ఎమ్మార్వో ఎంపీడీవో ప్రభుత్వ అధికారులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖను దోచుకోవడానికే ఇక్కడ కాపురం

- మూడు రాజధానుల పేరుతో ప్రజలకు టోపీ
- జగన్ ప్రకటనపై మండిపడ్డ అచ్చన్నాయుడు

**అమరావతి,ఏప్రిల్19(ప్రజామంటలు):** సెప్టెంబర్ నుంచి విశాఖలో కాపురం పెడతామంటూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ విషయంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. లూటీ చేయడానికే విశాఖలో కాపురమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్లలో విశాఖలో రూ.40 వేల కోట్ల విలువైన భూములు మింగారని మండిపడ్డారు. సొంత మీడియా లేదంటున్న జగన్ రెడ్డి సాక్షి ఎవరిదో చెప్పాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల కోట్లు ప్రజా సొమ్ము దోచేసిన మిమ్మల్ని మించిన పెత్తందారు ఎవరు?. మిమ్మల్ని మించిన పేదల ద్రోహి ఎవరున్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు. సంతబొమ్మాళిలో వందల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నికల స్టంటే అని అన్నారు. నాలుగేళ్లుగా గుర్తుకురాని ఉత్తరాంధ్ర అభివృద్ధి ఇప్పుడే గుర్తుకువచ్చిందా? అంటూ నిలదీశారు. ఇప్పటివరకు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంత ఖర్చు చేశారో వివరాలు బహిర్గతం చేసే దమ్ము జగన్ రెడ్డికి ఉందా అంటూ అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద హత్య కేసు పై ప్రజల్లో జరుగుతున్న చర్చని డైవర్ట్ చేయడానికే మూడు రాజధానుల నాటకానికి జగన్ తెరలేపాడని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ నడపడం, జగన్‌కి వెన్నతో పెట్టిన విద్యని విమర్శించారు. రాజ్యాంగ బద్దంగా, ప్రజాస్వామ్య బద్ధంగా సీఎం జగన్ ఎన్నికయ్యాడా? లేదా? అనే అనుమానం కలుగుతుందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సీఎం అయితే, రాజ్యాంగానికి లోబడి వ్యవహరించాలని సూచించారు. రాజధాని అంశం సుప్రీంకోర్టులో ఉంటే సెప్టెంబరు నుంచి వైజాగ్‌లో పాలన చేస్తానని సీఎం జగన్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర ప్రజలని మోసం చేసేందుకు ఇలాంటి



ప్రకటన చేశారని ఆరోపించారు. ఏపీలో ఎన్నికలు రేపు వస్తాయో? ఎల్లుండి వస్తాయో? తెలియదన్నారు. ఈ ప్రభుత్వం వెంటిలేటర్‌పై నడుస్తోందన్నారు. తమ ప్రభుత్వంలో ఉత్తరాంధ్రకి ఏమి చేశామన్న దానిపై వైట్ పేపర్ రిలీజ్ చేసేందుకు తాము సిద్ధమన్నారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు కర్రు కాల్చి వాత పెట్టారని గుర్తుచేశారు. మూలపేట పోర్ట్ శంకుస్థాపన పెద్ద బూటకమన్నారు.

# గ్రామాల్లో గుక్కెడు మంచినీళ్లు కరవు

- జల్‌జీవన్ మిషన్‌ను నీరుగార్చారు
- బిసిలకు పెద్దపీట వేసింది టిడిపియే
- పాదయాత్రలో సమస్యలు వింటే నడిచిన లోకేశ్

**కర్నూలు,ఏప్రిల్19(ప్రజామంటలు):** రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ప్రజలకు గుక్కెడు నీరందించే నాధుడే కరువయ్యాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. టీడీపీ పాలనలో జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీరు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, వైసీపీ వచ్చాక వాటా నిధులను చెల్లించలేక ఆ పథకాన్ని అటకెక్కించిందని లోకేష్ దుయ్యబట్టారు. ఈ మేరకు సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై నారా లోకేష్ విమర్శలు గుప్పించారు. కేంద్రం నిధులను వినియోగించడంలో విఫలమైందని, టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇంటింటికీ తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేస్తామని యువగళం పాదయాత్రలో లోకేష్ ప్రజలకు హామీ ఇచ్చారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, కాంపౌండ్ వాల్ నిర్మిస్తామన్నారు. యువనేత నారా లోకేష్‌ను కారు మంచి గ్రామస్తులు కలిసి వారి సమస్యలను వివరించారు. తమ గ్రామంలో తాగునీటి ఎద్దడి అధికంగా ఉందని, డ్రైనేజీలు లేక మురుగు నీరు రోడ్లపై పారుతోందని, చౌడమ్మ గుడి వద్దనున్న 200 కుటుంబాల్లో ఒక్క ఇంటికీ కుళాయి లేదని లోకేష్ తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు లేవని, ఎంపీపీ పాఠశాలకు ప్రహరీ గోడ లేదని, హైస్కూల్ వద్ద రోడ్డు సదుపాయం లేదని, ప్రహరీగోడ లేదన్నారు. నాయకులు, అధికారులకు సమస్యలను విన్నవించినా ఫలితం లేదని, టీడీపీ అధికారంలోకి వచ్చాక తమ సమస్యలను పరిష్కరిం చాలని లోకేష్‌కు కారు మంచి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పెద్దపీట వేసిన ఘనత ఎన్టీఆర్‌అయితే.... స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత చంద్రబాబుది అని యువనేత నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్ర లో భాగంగా బుధవారం 75వ రోజు 15.5 కి.మీ.లు నడిచారు. ఇప్పటి దాకా పాదయాత్ర 976.8 కిలోమీటర్లకు చేరుకుంది. ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి కోట్ల సుజాతమ్మ, తెలుగు యువత నాయకుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డిలతో కలిసి ఆస్పరి మండలం వలగొండ నుంచి నడక మొదలు పెట్టిన లోకేష్‌కు జనం నీరాజనం పట్టారు. వలగొండ, పుష్పాలదొడ్డి, కైరుప్పల, కారుమంచి మీదుగా బయలుదేరి ములగుందంలో రాత్రి బస చేశారు. రైతులు, కూలీలు, మహిళలు, యువత ఉప్పొంగిన కెరటంలా రోడ్ల పైకి వచ్చి లోకేశ్‌ను కలిశారు. తమ భవిష్యత్తు నాయకుడు మీరే.... గాడి తప్పిన ప్లలె ప్రగతికి పునాది వేయాలని.... తాగు, సాగునీరు ఇవ్వాలని... పరిశ్రమలు తెచ్చి మా పిల్లలకు ఉపాధి చూపాలని... కరువు, వలసలు ఆపేలా చర్యలు చేపట్టాలని యువనేతకు విన్నవించారు. మండుతున్న ఎండల్లో కూడా ఎంతో ఓపికతో జనం సమస్యలు వింటూ.. రానున్నది చంద్రన్న రాజ్యం... మీ బాధలు, కష్టాలు తీర్చే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. పసుపు జెండాను గెలిపించే బాధ్యత మీరు తీసుకోవాలని వివరిస్తూ ముందుకు సాగారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో బీసీ సంఘాల ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించారు. వాళ్లు చెప్పిన వివిధ సమస్యలు విన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం కారుమంచి శివారులో బోయ అర్జున్ అనే రైతు పొలం దున్నుతున్నాడు. ఆ సమయంలో పాదయాత్రగా అక్కడికి చేరుకున్న యువనేత లోకేశ్ నేరుగా పొలంలోకి వెళ్లాడు. రైతుతో కలిసి అరక



( చేతపట్టి పొలం దున్నాడు. వ్యవసాయం లాభసాటిగా ఉందా..? అని రైతును అడిగగా.. లోకేష్ అన్నా తాము ముగ్గురు అన్నదమ్ములం... ఉమ్మడి కుటుంబం.. మాకున్నది 11 ఎకరాలు, గత ఏడాది మూడెకరాల్లో ఉల్లి వేస్తే వరద వచ్చి కొట్టుకుపోయి రూ.30 లక్షల నష్టం మిగిలింది. నాలుగు ఎకరాల్లో మిరప వేస్తే నాసిరకం విత్తనాలు వల్ల నట్టేట మునిగాము అంటూ ఏకరువు పెట్టాడు. నాలుగు ఎకరాల్లో వేరుశనగ సాగు చేస్తే ఎకరాకు మూడు క్వింటాళ్ల దిగుబడి కూడా రాలేదు. ఖర్చులు, కూలీలు పోను రూ.2.40 లక్షల నష్టం వచ్చిందని వాపోయారు. ప్రభుత్వాలు ఆదుకోకపోతే రాబోయే రోజుల్లో వ్యవసాయాన్ని చాలించడం తప్ప మరో మార్గం లేదని వివరించాడు. యువ నేత లోకేష్ మాట్లాడుతూ సీఎం జగన్ అనాలోచిత విధానాల వల్ల రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. టీడీపీ హాయంలో రాష్ట్రంలో రైతుల సగటు అప్పు రూ.70 వేలు ఉంటే... ఇప్పుడు దేశంలోనే అత్యధికంగా రూ.2.5 లక్షలకు చేరిందని పేర్కొన్నారు. ఏడాదిలో టీడీపీ ప్రభుత్వం వస్తుంది. వ్యవసాయ లాభసాటిగా మార్చేందుకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేస్తున్నామని వివరించారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిక ప్యాకెట్స్ పంపిణీ

**భీమదేవరపల్లి ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** మండలంలోని ముస్తఫాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలకు, ప్రభుత్వ స్కూల్ పిల్లలకు మజ్జిక ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ



నాయకులు మాట్లాడుతూ ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందుటకు కాంగ్రెస్ పార్టీ నాయకుల తరుపున ఉపాధిహామీ కూలీలకు, ప్రభుత్వ స్కూల్ పిల్లలకు ఇతర వ్యక్తులకు కనీసం 300 మజ్జిక ప్యాకెట్స్ లను పంపిణీ చేసాం అని తెలిపారు.ఉపాధిహామీ కూలీలు,స్కూల్ పిల్లలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నెబొయిన కుమారస్వామి, మండల యువజన నాయకులు సంపత్,మాడుగుల కుమార్,ఏనుగు రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపట్నంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించిన ఫ్యాక్స్ చైర్మన్ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు డా. రాజసుమన్ రావు

**గొల్లపల్లి ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు సర్పంచ్ రాగం శంకరయ్య ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఫ్యాక్స్ చైర్మన్ ల ఫోరమ్ అధ్యక్షులు డాక్టర్ సుంకిసాని రాజసుమన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజసుమన్ రావు మాట్లాడుతూ.... కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోని కంటి పరీక్షలు జరిపించుకొని తగు మందులను కంటి అద్దాలను తీసుకొని కంటి చూపులు కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాక్స్ చైర్మన్ ల అధ్యక్షులు రాజసుమన్ రావుతో పాటు ఎంపీపీ నక్క శంకరయ్య, జెడ్పిటిసి గొస్కుల జలంధర్, సర్పంచ్ రాగం శంకరయ్య, ఎంపీటీసీ సింగిరెడ్డి మధుకర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఒడ్నాల అంజయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ కొలకాని జలంధర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అమిత్‌షాక్ నేను ఫోన్ చేశానా?

## నిరూపిస్తే రాజీనామా చేస్తా

## సువేందుకు సవాల్ విసిరిన మమతా బెనర్జీ

**కోల్‌కతా,ఏప్రిల్19(ప్రజామంటలు):** కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఫోన్ చేసి మాట్లాడినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సవాల్ విసిరారు. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) జాతీయ పార్టీ హోదా కోల్పోవడంతో దానిని పునరుద్ధరించాలంటూ అమిత్ షాకు మమతా బెనర్జీ ఫోన్ చేశారంటూ



బీజేపీ నేత సువేందు అధికారి మంగళవారం ఆరోపించారు. సువేందు వ్యాఖ్యలపై మమత స్పందించారు. ’ సువేందుకు మాటలకు నేను ఆశ్చర్యపోయాను..షాక్ అయ్యాను. తృణమూల్ జాతీయ పార్టీ హోదా గురించి అమిత్ షాకు ఫోన్ చేసినట్లు నిరూపిస్తే నేను రాజీనామా చేస్తా’ అని అన్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలోకి ఫిరాయించిన సువేందు అధికారి అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్రటేరియట్‌లో మీడియాతో మాట్లాడిన సందర్భంగా మమత ఈ వ్యాఖ్యలు చేశారు.వచ్చే ఏడాది జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా కలిసివచ్చేందుకు ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రయత్నాలపైనా మమతా బెనర్జీ మాట్లాడారు. ’కొన్నిసార్లు మౌనం బంగారం. ప్రతిపక్షం కలిసి కూర్చొని మాట్లాడుకోదని అనుకోవద్దు. మేమంతా కలిసే ఉన్నాం. అందరూ ఒకరితో ఒకరు సంబంధాలు కొనసాగిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు గాలివానలా జరుగుతుంది’ అని అన్నారు.

# చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు

## బద్వేలు పర్యటనలో ఉద్రిక్తత


**కడప,ఏప్రిల్19(ప్రజామంటలు):** బద్వేల్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటనలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. చంద్రబాబు పర్యటనను అడ్డుకునేందుకు అనుచరులతో సహా వైసీపీ ఎమ్మెల్యే సుధా రోడ్డుపైకి వచ్చారు. ఆయన దళితులను అవమానించారంటూ ఎమ్మెల్యే నిరసనకు దిగారు. దళితులను అవమానించిన చంద్రబాబు, నారా లోకేష్ (ఔజీసజీ ఒనీ।బఠ) క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాలతో కాన్వాయ్ వెళ్లే మార్గంలో నిరసన తెలిపారు. చంద్రబాబు గోబ్యాక్ అంటూ వైసీపీ శ్రేణులు ఆందోలనకు దిగాయి. అయితే వైసీపీ నేతల ఆందోళన కార్యక్రమం పోలీసులకు ముందే తెలిసింది. అయినా పోలీసులు వారని అడ్డుకోలేదు. బద్వేలు నియోజకవర్గంలో వైసీపీ రాజకీయంగా పట్టుకోల్పోతుండటంతో వైసీపీ కొత్త డ్రామాలు ప్రారంభించారని టీడీపీ నేతలు ఆరోపించారు.

# ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి నోటీసులు

**అమరావతి,ఏప్రిల్19(ప్రజామంటలు):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి నోటీసులు జారీ చేసింది. సూర్యనారాయణ అధ్యక్షుడిగా ఉన్న ఏపీ వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సంఘం గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని నోటీసుల్లో పేర్కొంది. గతంలో వాణిజ్య పన్నుల శాఖలోని ఉద్యోగుల బదిలీలకు సంబంధించి అదనపు కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగడంపై ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కార్యాలయం వెలుపల ఉన్నతాధికారిని దిగ్భంధించి ఆందోళన చేయడంపై సంజాయిషీ ఇవ్వాలని కోరింది. ప్రస్తుతం మరోమారు నోటీసులు జారీ చేస్తూ.. సంఘం గుర్తింపు ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

# పవన్ పక్కన ఛాన్స్ కొట్టేసిన ప్రియాంక

పవన్ ఫ్యాన్స్‌తో పాటు సగటు ప్రేక్షకుడిని కూడా ఆసక్తికి గురి చేస్తున్న సినిమా 'ఓజీ'. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఎక్కడలేని అంచనాలు నెలకొన్నాయి. ఒక్క ప్రీలుక్ పోస్టర్‌తోనే సోషల్ మీడియా షేక్ అయిందంటే.. ఇక సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో అనే ఊహే గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. పైగా ఈ సినిమాలో పవన్ గ్యాంగ్‌స్టార్ పాత్రలో కనిపిస్తున్నాడు. అప్పుడెప్పుడో పుష్కర కాలం ముందు పవన్ పంజాలో గ్యాంగ్‌స్టార్‌గా కనిపించాడు. మళ్లీ ఇనేళ్ల తర్వాత గ్యాంగ్‌స్టార్ పాత్ర చేస్తుండటంతో సినిమాపై ఎక్కడలేని హైప్ క్రియేట్ అయింది. క ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ముంబైలో ప్రారంభమైంది. తాజాగా ఈ సినిమా షూట్‌లో పవన్ కూడా జాయిన్ అయిపోయాడు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. కాగా చిత్రబృందం వాటినే నిజం చేస్తూ ప్రియాంక ఈ సినిమాలో నటిస్తుందని అధికారిక ప్రకటన వచ్చింది. ఇక ప్రియాంక తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. గ్యాంగ్‌లీడర్, డాక్టర్, డాన్ వంటి సినిమాలతో యూత్‌లో మంచి క్రేజే తెచ్చుకుంది. ఇక ఇప్పుడు ఏకంగా పవన్‌కు జోడీగా నటిస్తుందంటే విశేషం అనే చెప్పాలి. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఒరిజినల్ గ్యాంగ్‌స్టార్ అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుస్తుంది. ఆర్‌ఆర్‌ఆర్ వంటి ఇండస్ట్రీ హిట్‌ను నిర్మించిన దానయ్య ఈ సినిమాకు ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ సినిమా కోసం పవన్ 60రోజుల కాల్షీట్లు ఇచ్చాడని తెలుస్తుంది. ఇక ఈ ఏడాది చివరి కల్లా టాకీ పార్ట్ పూర్తి చేసి వచ్చే ఏడాది ప్రథమార్థంలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.






## సస్పెన్స్ థ్రిల్లర్ మూవీగా
# అఖిల్ ఏజెంట్

స్పై థ్రిల్లర్ జోనర్ వచ్చే కథలు ఎప్పుడు ఒకే తీరుగా ఉంటాయి. వాటిలో చాలా వరకు సక్సెస్ అవుతూ ఉంటాయి. దానికి కారణం హైవోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ స్పీడ్ గా సాగే స్క్రీన్ ప్లే అంతకు మించి విలన్ హీరో ఎత్తులు పై ఎత్తులతో సాగిపోయే ఆసక్తికరమైన కథాంశం ఉండటమే. క్యారెక్టర్స్ మారొచ్చు కాని మెయిన్ స్లాట్ మాత్రం మారదు. టాలీవుడ్ నుంచి అఖిల్ అక్కినేని హీరోగా ఏజెంట్ మూవీ ఏప్రిల్ 28న ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. స్పై థ్రిల్లర్ గానే ఈ సినిమాని హైవోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ ని దర్శకుడు సురేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ మూవీ ట్రైలర్ తాజాగా ప్రేక్షకుల ముందుకి వచ్చింది. మాఫియా ఆటకట్టించే రా ఏజెంట్ గా అఖిల్ ఈ మూవీలో నటిస్తున్నాడు. ఇక సినిమాలో అఖిల్ క్యారెక్టరైజేషన్ కాస్తా కొత్తగా ఉంది. వక్కంతం వంశీ ఈ మూవీకి కథ అందించారు. సురేందర్ రెడ్డి వక్కంతం వంశీ కాంబినేషన్ లో వచ్చిన సినిమాలు కమర్షియల్ గా ప్రేక్షకులకి కనెక్ట్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఏజెంట్ మూవీ నచ్చుతుందని భావిస్తున్నారు. అలాగే పఠాన్ తో పోలిక పెట్టి చూడటం వలన సినిమా కచ్చితంగా మంచి ఓపెనింగ్స్ మూవీకి వస్తాయి. తరువాత కంటెంట్ తో సురేందర్ రెడ్డి ఎంత వరకు ప్రేక్షకులని ఎంగేజ్ చేసాడు అనే దాని మీద లాంగ్ రన్ సక్సెస్ ఆధారపడి ఉంటుంది. టాలీవుడ్ లో స్పై థ్రిల్లర్ కాన్సెప్ట్ లతో సినిమాలు వచ్చిన ఈ రేంజ్ లో అయితే ఇప్పటి వరకు రాలేదని చెప్పాలి. మరి ఆడియన్స్ ని ఏజెంట్ ఏ మేరకు ఆకట్టుకుంటుంది అనేది చూడాలి.



# 2023 సమ్మర్ బజ్.. టాప్ మూవీస్ ఇవే!

ప్రముఖ చలనచిత్ర డేటాబేస్ సైట్ ఐఎండీబీ.. ఓ ఆసక్తికర జాబితాను విడుదల చేసింది. భారతీయులు థియేటర్ల వద్దకు వెళ్లి చూసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్న పది సినిమాల జాబితాను వెల్లడించింది. అయితే ఇందులో మొత్తం పది సినిమాలు ఉండగా. అందులో నాలుగు దక్షిణ భారత చలన చిత్ర పరిశ్రమకు సంబంధించినవి కావడం గమనార్హం. ఈ జాబితాలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటించి పౌరాణిక నాటకం ఆదిపురుష్ మోస్ట్ యాంటిసిపేటెడ్ ఇండియన్ ఫిలిమ్స్ ఆఫ్ ది సమ్మర్-2023లో 3వ స్థానాన్ని సంపాధించుకుంది. ఈ సినిమా జూన్ 16వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. అలాగే బెల్లంకొండ శ్రీనివాస్ నటించిన తొలి బాలీవుడ్ చిత్రం ఛత్రపతి టాప్ 5 గా నిలిచింది. ఈ చిత్రం మే 12వ తేదీన థియేటర్ల వేధికగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తేజ సజ్జల కథానాయకుడిగా తెరకెక్కిన పాన్ ఇండియా సినిమా హనుమంతుడు 9వ స్థానంలో నిలిచింది. తేజ సజ్జ ఈ చిత్రం కూడా మే 12వ తేదీనే విడుదల కాబోతుంది. యంగ్ అండ్ డైనమిక్ హీరో నాగ చైతన్య హీరోగా వస్తున్న కస్టడీ సినిమా ఐఎండీబీ జాబితాలో టాప్ 10 గా నిలిచింది. యాక్షన్ ఎంటర్ టైనర్ గా వస్తున్న ఈ సినిమా మే 12వ తేదీన విడుదల కాబోతుంది. అట్లీ దర్శకత్వం వహించిన షారుఖ్ ఖాన్ జవాన్ సినిమా మొదటి స్థానంలో నిలిచింది సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన రణ్ బీర్ కపూర్ యొక్క యానిమల్ తర్వాతి స్థానాల్లో నిలిచింది. లిస్టోని ఇతర సినిమాలు గదర్ 2 మైదాన్ యోధా మరియు రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహానీ. ఇలా ఐఎండీబీ విడుదల చేసిన జాబితాలో రెండు డైరెక్ట్ తెలుగు చిత్రాలు కూడా చోటు సంపాధించు కోవడం గొప్ప విషయమే. ముఖ్యంగా తెలుగు హీరోలు అయిన ప్రభాస్ నాగ చైతన్య తేజ సజ్జా బెల్లంకొండ శ్రీనివాస్ ల సినిమాలు టాప్ 10లో నిలవడంతో టాలీవుడ్ అభిమానులు తెగ ఎగ్జైట్ అవుతున్నారు

# పవన్‌తో డేట్‌కి రెడీ

స్టార్లను పిచ్చిగా అభిమానించడం కేవలం సామాన్య ప్రజల వరకే పరిమితం కాదు. సినీపరిశ్రమలో సెలబ్రిటీలుగా ఉన్నవారికి కూడా అంతే పిచ్చి. ఒకవేళ డేట్ కి వెళ్లాల్సి వస్తే ఏ హీరోతో అయితే మీకు ఓకే? అని ప్రశ్నించినా దానికి నిర్మొహమాటంగా తమ ఫేవరెట్ హీరో గురించి ఓపెనవ్వడమే కాదు.. డేట్ కి



వెళ్లేందుకు సిద్ధమేనని చెప్పేందుకు వెనకాడరు. గత కొన్నేళ్లుగా కుమార్తె సుప్రీతతో కలిసి సోషల్ మీడియా ఫోటోషూట్లు వీడియో షూట్లతో చెలరేగుతున్న సహాయనటి సురేఖావాణి పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కి వీరాభిమాని అన్న సంగతి ఎవరికీ తెలియదు. తాజా ఇంటర్వ్యూలో మామ్ అండ్ డాటర్ పవర్ స్టార్ పై ఉన్న అభిమానం గురించి ప్రస్థావించారు. ఒకవేళ మీ అమ్మ గారు డేట్ కి వెళ్లాల్సి వస్తే ఏ హీరోతో వెళతారు? అని ప్రశ్నించగా సుప్రీత దానికి సమాధానమిచ్చారు. నిరభ్యంతరంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అంటే అమ్మకు అభిమానం. ఆయనతో డేట్ కి వెళ్లేందుకు అభ్యంతరం లేదు.. కింగ్ నాగార్జున అన్నా అంతే అభిమానం.. అని మమ్మీ మనసులో మాటను వెల్లడించింది. దానిని సురేఖావాణి తనవైన హావభావాలతో కన్ఫామ్ చేసారు. వంద ముద్దులు పెట్టాల్సి వస్తే ఏ హీరోకి? అని ప్రశ్నించగానే పవన్ కల్యాణ్ అంటూ చెప్పారు సురేఖ. డేటింగ్ అంటే ఒక వ్యక్తి కోసం కొంత విలువైన సమయం వెచ్చించడం.. అభిరుచులను షేర్ చేసుకోవడం.. అంతవరకే ఇమాజినేట్ చేయాలి. అంతకుమించి డేటింగ్ పై నానార్థాలు తీయకూడదు. తాము అభిమానించే తారలతో డేట్ కి వెళ్లడం ఫోటోలు లేదా సెల్ఫీలు దిగడం సర్వసాధారణమైన ప్రక్రియ.



# 3-డి ఫార్మాట్‌లో సూర్య కొత్త చిత్రం

కోలీవుడ్ స్టార్ హీరో సూర్యప్రస్తుతం శివ దర్శకత్వంలో సూర్య 42 సినిమా చేస్తున్నాడు. పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి కంగువ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇటీవలే లాంఛ్ చేసిన కంగువ టైటిల్ గ్లింప్స్ వీడియో ఇప్పటికే నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. తాజా రిపోర్ట్స్ ప్రకారం సూర్య టీం కంగువ కొత్త షెడ్యూల్ మొదలుపెట్టింది. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం కంగువ కొత్త షెడ్యూల్ తాజాగా కేరళలో ప్రారంభమైంది. ఇప్పటివరకు 50 శాతం సినిమా షూటింగ్ పూర్తయింది. సూర్య, దిశాపటానీ, ఇతర నటీనటులపై వచ్చే కీలక సన్నివేశాలను తాజా షెడ్యూల్‌లో చిత్రీకరించనున్నారు. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ తో కలిసి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం 10 భాషల్లో విడుదల కానుంది. 3డీ ఫార్మాట్‌లో సందడి చేయబోతుంది కంగువ. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తు న్నాడు. 2024 ప్రథమార్థంలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సుమారు రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సూర్య మరోవైపు బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ నటిస్తోన్న సూరారై పోట్రు హిందీ రీమేక్‌లో కీలక పాత్ర పోషిస్తున్నాడు.

## తెలుగునాట నిరాశపర్చిన
# పొన్నియిన్ సెల్వన్
### పార్ట్-2 విడుదలకు సిద్దం అవుతున్నా కానరాని ఆసక్తి

తమిళ చిత్రం పొన్నియిన్ సెల్వన్ మొదటి పార్ట్ తమిళనాట భారీ విజయాన్ని సొంతం చేసుకున్నా తెలుగు మరియు హిందీలో మాత్రం నిరాశ పరిచింది. ముఖ్యంగా తెలుగు లో మినిమం కలెక్షన్స్ ను కూడా పొన్నియిన్ సెల్వన్ రాబట్టలేక పోయిన విషయం తెల్సిందే. త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సీక్వెల్ కి కూడా తెలుగు బాక్సాఫీస్ వద్ద పెద్దగా బజ్ లేదు అనేది వాస్తవం. తమిళ సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఆదరించడం లేదని.. అలాంటప్పుడు వారి సినిమాలను మనం ఎందుకు ఆధరించాలి అంటూ కొందరు తమిళ తంబీలు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి తమిళ మీడియా సమాజం తెలుగు ప్రేక్షకుల పై చాలా అక్కస్సు పెట్టుకున్నట్లుగా దీన్ని బట్టి అర్థం అవుతుంది. పొన్నియిన్ సెల్వన్ సినిమా అనేది పూర్తిగా తమిళ సంస్కృతికి సంబంధించింది. కనుక తెలుగు ప్రేక్షకుల అభిరుచికి దూరంగా ఉంది. ఆ కారణంగానే తెలుగు రాష్ట్రాల్లో వసూళ్లు సరిగా నమోదు అవ్వలేదు. అంతే కానీ మరేదో ఉద్దేశ్యం అయితే కానే కాదు.తమిళంలో నిరాశ పర్చిన కొన్ని కోలీవుడ్ సినిమాలు తెలుగులో భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. ఆ విషయాన్ని కూడా తమిళ మీడియా వారు గుర్తించాలి. పొన్నియిన్ సెల్వన్ రెండవ పార్ట్ కు కూడా తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే కలెక్షన్స్ నామమాత్రమే అనే విషయం యూనిట్ సభ్యులకు అర్థం అయ్యి ఉంటుంది. అందుకే ఇక్కడ పెద్దగా ప్రమోషన్ చేయడం లేదు అనే టాక్ వినిపిస్తుంది.





# గోపీచంద్ మలినేని దర్శకత్వంలో విజయ్

తమిళ సూపర్ స్టార్ విజయ్ మొన్న సంక్రాంతికి వారసుడు చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమాకు తెలుగు దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించగా తెలుగు నిర్మాత దిల్ రాజు నిర్మించాడు. వారిసు తమిళంలో భారీ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. కానీ తెలుగులో మాత్రం తీవ్రంగా నిరాశ పరిచింది. మినిమం గా కూడా వసూళ్లు నమోదు అవ్వలేదు. వారసుడు నిరాశ పర్చినా కూడా వారిసు ఇచ్చిన ధైర్యంతో విజయ్ మరో తెలుగు.. తమిళ ప్రాజెక్ట్ ను ప్లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. తాజాగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ద్వి భాష చిత్రాన్ని చేసేందుకు గాను విజయ్ ఓకే చెప్పాడు అంటూ వార్తలు వస్తున్నాయి. గోపీచంద్ మలినేని త్వరలోనే సినిమాను మొదలు పెట్టబోతున్న ట్లుగా తెలుస్తోంది.తమిళ ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా ఉండటంతో పాటు తెలుగు ప్రేక్షకులను మెప్పించే విధంగా సినిమా ఉండటం అంటే కాస్త ఎక్కువ కష్టమే. అయినా కూడా దర్శకుడు గోపీచంద్ మలినేని కాస్త రిస్క్ తీసుకుని విజయ్ తో సినిమాను చేసేందుకు సిద్ధం అయ్యాడు. వీర సింహారెడ్డి సినిమా విజయంతో గోపీచంద్ మలినేని కి మంచి క్రేజ్ దక్కింది. విజయ్ ప్రస్తుతం చేస్తున్న సినిమా మరియు ఆ తర్వాత కమిట్ అయిన సినిమా కూడా పూర్తి అయిన తర్వాత గోపీచంద్ మలినేని సినిమా ఉంటుంది అనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది.తెలుగు లో ఈసారి అయినా విజయ్ కి మంచి విజయం సాధ్యం అవుతుందా అనేది చూడాలి. వారసుడు విషయంలో జరిగిన పొరపాట్లు రిపీట్ కాకుండా దర్శకుడు గోపీచంద్ మలినేని ఎ÷-లాన్ చేస్తే తప్పకుండా ఈ ద్విభాషా చిత్రం అక్కడ ఇక్కడ భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం.



# నాని జెర్సీకి నాలుగేళ్లు పూర్తి

గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో క్రికెట్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన హీరో నాని తీసిన చిత్రం జెర్సీ.. ఏప్రిల్ 19తో నాలుగేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని నాని ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. మన మాస్టర్ పీస్ కి అప్పుడే 4ఏళ్లు పూర్తియిందా అని తెలిపే క్యాప్షన్ తో తాను జెర్సీలో నటించిన పెయింటెడ్ ఫార్మాట్ లో ఉన్న ఫొటోను షేర్ చేశారు. ఈ సందర్భంగా నెటిజన్లు, ఆయన ఫ్యాన్సు కంగ్రాజ్యులేషన్స్ చెబుతూ కామెంట్లు పెడుతున్నారు. సినిమాలోని కొన్ని క్లిప్స్ ను షేర్ చేస్తూ.. సినిమాపై తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఈ సినిమాలో నాని సరసన శ్రద్దా శ్రీనాథ్ హీరోయిన్ గా నటించారు. 2019లో రిలీజైన జెర్సీ సినిమా భారీ విజయాన్ని సాధించి, ఇప్పటివరకు అనేక అవార్డులు గెలుచుకుంది. అందులో భాగంగా జెర్సీ 67వ జాతీయ చలనచిత్ర అవార్డులలో ఉత్తమ తెలుగు చిత్రం, ఉత్తమ ఎడిటర్ విభాగాల్లో రెండింటికీ రెండు జాతీయ అవార్డులను గెలుచుకుంది. విమర్శకుల చేత ప్రశంసలు అందుకున్న చిత్రంగా నిలిచింది. ప్రపంచం నలుమూలల నుంచి ఎన్నో ప్రశంసలు పొందిన జెర్సీ.. హిందీ రిమేక్ లో బాలీవుడ్ హీరో షాహిద్ కపూర్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలలో నటించారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com